కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 15 నవంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 226, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

# గ్రూప్-4 ఫలితాల విడుదల

హైదరాబాద్ నవంబర్ 14 (నిఘా న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 ఫలితాలను వెల్లడిరచింది. 8,084 మందితో కూడిన ప్రొవిజినల్ జాబితాను విడుదల చేసింది. 2022 డిసెంబర్ 1న ఇచ్చిన నోటిఫికేషన్‌లో భాగంగా 8,180 పోస్టులకు గాను 9,51,321 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు కమిషన్ పేర్కొంది. పలు దఫాల్లో ధ్రువపత్రాల పరిశీలన అనంతరం గురువారం ఫలితాలు వెల్లడిరచింది. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించింది.

ఓటుకు నోటు కేసులో కోర్టుకు

# రేవంత్ గైర్హాజరు



నిందితుల గైర్హాజరును న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది వచ్చే నెల 16కు వాయిదా

2



# ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు

**లగచర్ల ఘటనతో బిఆర్ఎస్ కుట్రలు బట్టబయలు**
**అధికారం కోల్పోవడంతో రెచ్చగొట్టే యత్నాలు**
**డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్ నవంబర్ 14 (నిఘా న్యూస్): అధికారం కోల్పోయిన భారాస నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మండిపడ్డారు. లగచర్ల ఘటనతో వారి కుట్రలు బట్టబయలు అయ్యాయని అన్నారు. అధికారం లేకపోవడంతో తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు. ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడం పైనే ఆ పార్టీ దృష్టి పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని భట్టి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీ డియాతో భట్టి మాట్లాడారు. 'నిరుద్యోగులకు ఉ ద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా అని నిలదీసారు. రైతు రుణమాఫీ చేయడం వైఫల్యమా అని నిలదీసారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా, ఫార్మా క్లస్టర్స్ విస్తరణను వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అన్నారు. కక్షపూరిత రాజకీయాలకు మేం వ్యతిరేకం అన్నారు. ప్రతిపక్షంగా భారాస తన పాత్ర పోషించిందా చెప్పాలని నిలదీశారు. కులగణన చేస్తామని మాట ఇచ్చాం. దాని ప్రకారం చేసి చూపిస్తున్నాం. ఇది విప్లవాత్మక నిర్ణయం. రాష్ట్రాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకునే ప్రశ్నలు తయారు చేశాం అని భట్టి విక్రమార్క అన్నారు.

## పురుగుల అన్నం పెడితే...

# జైలు ఖాయం

## హాస్టల్ విద్యార్థులకు మంత్రులు తినే స్థాయిలో భోజనం వడ్డించాలి

- ప్రైవేటు కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు
- రాష్ట్రంలో ఐదు వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు
- గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి
- విద్యాశాఖకు బడ్జెట్‌లో ఏడు శాతానికి పైగా నిధులు
- రాష్ట్రం ఏర్పడ్డాక తొలిసారి బాలల దినోత్సవం
- హాస్టళ్లలో ఫుడ్‌పాయిజనింగ్ జరిగితే చర్యలు
- బాలల దినోత్సవంలో సీఎం రేవంత్



ప్రభుత్వ బడుల ప్రతిష్ఠ పెంచే బాధ్యత టీచర్లదే



హైదరాబాద్,నవంబర్ 14 (నిఘా న్యూస్): రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి. బడ్జెట్‌లో ఏడు శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం. ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం, బదిలీలు చేశాం. 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించామని సీఎం తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. 'రాష్ట్రం ఏర్పడిన ..మిగతా 2లో



ప్రధానికి ముఖం చూపించలేనోళ్లు...

# మేము ఏం చేయాలో చెప్తారా!

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మిడిమిడి జ్ఞానం**

తెలంగాణ అభివృద్ధిని పక్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్
మీడియా సమావేశంలో మండిపడ్డ కిషన్ రెడ్డి


న్యూఢిల్లీ నవంబర్ 14(నిఘా న్యూస్): తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ తదితరులపై మండిపడ్డారు. గతంలో అధికారంలో ..మిగతా 2లో



2

## నాంపల్లి కోర్టులో భుజంగరావు లొంగుబాటు

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ అదనపు ఎస్పీ



ప్రతి ఇంట్లో ఓ పారిశ్రామికవేత్త....

# నియోజకవర్గానికి ఓ పారిశ్రామిక వాడ

**వైసీపీ హయాంలో 227 ఎంవోయూలు అయినా పైసా పెట్టుబడి రాలేదు**
**ఆర్థిక సంస్కరణలతో ఐటి విస్తరణకు పెద్దపీట: చంద్రబాబు**
**అసెంబ్లీలో సీఎం చంద్రబాబు వెల్లడి**

అమరావతి నవంబర్14 (నిఘా న్యూస్): గడచిన ఐదేళ్లలో 227 ఎంవోయూలు జరిగినా రాష్ట్రానికి పైసా పెట్టుబడి రాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల పరిశ్రమలు మనుగడ సాధించలేని పరిస్థితి ఏర్పడిరదన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. 175 నియోజకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామని సీఎం వివరించారు.. పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాం అని సీఎం తెలిపారు.1995 కంటే ముందు లైసెన్స్ రాజ్ కారణంగా పెట్టుబడులు ..మిగతా 2లో

# పోలీసులు చెప్పేవన్నీ అబద్ధాలు

**తాను ఎలాంటి వాగ్మూలం ఇవ్వలేదు**
**కోర్టులో హాజరు పరిచే ముందు కొన్ని సంతకాలు తీసుకున్నారు**
**హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన పట్నం**



హైదరాబాద్ నవంబర్ 14(నిఘా న్యూస్): తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ లగచర్ల ఘటనలో ఏ1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ప్రభుత్వాధికారులపై దాడి కేసులో చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ..మిగతా 2లో

రుషికొండపై నిర్మాణాలు...

# జగన్ విధ్వంసానికి పరాకాష్ట



**ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తు చేస్తేనే సమాధానం వచ్చింది**
**రుషికొండపై నిర్మాణాలకు 409 కోట్లు**

అమరావతి నవంబర్ 14 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడో రోజు గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయం కొనసాగింది. ఈ సందర్భంగా విశాఖలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌పై అసెంబ్లీలో వాడి వేడిగా చర్చ జరిగింది. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ రుషికొండపై నిర్మాణాలకు రూ. 409 కోట్లు కేటాయించారని, ఈ నిర్మాణాలు జగన్ విధ్వంసానికి పరాకాష్ట అని అన్నారు. అక్కడకు ఎవరిని వెళ్లనీవ్వకుండా అడ్డుకున్నారని, మేము ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తు చేస్తే అతి కష్టం మీద నెల తరువాత సమాధానం వచ్చిందన్నారు. రుషికొండ రిసార్ట్స్‌ను జగన్ కావాలనే డిస్ట్రక్షన్ ప్రారంభించారని, రిసార్ట్‌లను కూల్చేసి ఏమి కడుతున్నారో కూడా ఎవరికీ చెప్పలేదని విష్ణుకుమార్ రాజు ఆరోపించారు. ఒక నియంత పాలనలో అధికారులు వ్యవహరించిన తీరుపై కూడా అభ్యంతరాలు ఉన్నాయన్నారు. లక్ష 40 వేల చదరపు అడుగులు నిర్మాణాలు చేసారని, దీనికి మాత్రం 451 కోట్లు రూపాయలు నిధులు శాంక్షన్ చేసారన్నారు. చదరపు అడుగు నిర్మాణానికి 28 వేల 096 రూపాయలు ఖర్చు అయిందని, ఇంత ఖర్చు పెట్టీ పేదలకు, పెద్దలకు పోరాటం అని పేర్కొంటూ జగన్ బిల్డ్ అప్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. రూ. 409 కోట్ల వ్యయం చేస్తే 22 వేల 743 మందికి పేదలకు ఇల్లు కట్టవచ్చునని అన్నారు. నిర్మాణాలకు ఖర్చు చదరపు అడుగు 24 వేల రూపాయలకు ..మిగతా 2లో



మా ఊరికి కలెక్టర్ వస్తున్న

# విషయమే తెలియదు

**తాము దాడిలో పాల్గొన లేదంటున్న గ్రామస్థులు**
**హైదరాబాద్ మీడియా ముందు గగ్గోలు**
**దాడి కారకుడు సురేశ్‌కు భూమే లేదు**
**ప్రభుత్వానికి కలెక్టర్ నివేదిక**

2

చట్టసభలకు 21 ఏళ్లకే

# పోటీ చేయాలి

**ఆ విధంగా చట్టసవరణ జరగాలి**
**విద్యార్థుల మాక్ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి**



హైదరారాబాద్,నవంబర్14(నిఘా న్యూస్): ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితి తగ్గించాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఓటింగ్ వయసును 18 ఏళ్లకు తగ్గించిన క్రమంలో పోటీ చేసే వయసును కూడా తగ్గించే అవకాశాన్ని పరిశీలించాల్సి ఉందని అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఎన్‌సీఈఆర్‌టీలో విద్యార్థులు నిర్వహించిన అండర్-18 మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయాలంటే 25 ఏళ్లు నిండాలనే నిబంధన ఉంది. ఓటు హక్కు పొందేందుకు వయోపరిమితి 21 సంవత్సరాల నుంచి 18ఏళ్లకు తగ్గించారు. కానీ, ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయడానికి 25 ఏళ్ల వయసు ఉండాలనే నిబంధనను మాత్రం సవరించలేదు. ఈ నిబంధనను కూడా సవరించుకుని 21 ఏళ్లు నిండిన వారు శాసనసభకు పోటీ చేసే అవకాశం కల్పిస్తూ చట్ట సవరణ చేయాలి. తద్వారా యువత చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం ఉంటుంది. 21 ఏళ్లు నిండిన వారు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా పనిచేస్తున్నప్పుడు. 21 ఏళ్లు నిండిన వారు శాసన సభ్యులుగా ..మిగతా 2లో

అసెంబ్లీకి రాకుండా...

# జగన్ పారిపోయారు: టీడీపీ

**గతంలో చంద్రబాబు పారిపోలేదా: నిలదీసిన వైసీపీ**
**వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాగ్వాదం**
**వైసీపీ నేతలను నిలదీసిన మంత్రి లోకేశ్**



2

ఫోన్ ట్యాపింగ్ కేసులో...

# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి విచారణ

**అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని వెల్లడి**

హైదరారాబాద్ నవంబర్ 14(నిఘా న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచారణ ముగిసింది. తిరుపతన్నతో మాట్లాడిన ఫోన్ కాల్స్‌పై హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు మాజీ ఎమ్మెల్యేను ..మిగతా 2లో






### ఓటుకు నోటు కేసులో ...

## కోర్టుకు రేవంత్ గైర్హాజరు

**నిందితుల గైర్హాజరును న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది**

**వచ్చే నెల 16కు వాయిదా**

**హైదరాబాద్ నవంబర్ 14 (నిఘా న్యూస్):** ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మరోసారి విచారణకు గైర్హాజరయ్యారు. దీంతో వచ్చే నెల 16ను కేసు విచారణ వాయిదా పడిరది. గురువారం విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు తదుపరి విచారణను వాయిదా వేసింది. విచారణకు సండ్ర వెంకట వీరయ్య, ఉదయ్ సింహా, మత్తయ్య, సెబాస్టియన్ హాజరు కాగా, సీఎం రేవంత్ రెడ్డి, వేం కృష్ణ కీర్తన్ గైర్హాజరయ్యారు. కాగా, గత నెల 16న జడ్జి లీవ్‌లో ఉండటంతో కోర్టు కేసును నేటికి వాయిదా వేసిన విషయం తెలిసిందే. 2015 మే 31న ఓటుకు నోటు కేసులో అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి మరో ఎమ్మెల్యే స్టిఫెన్‌సన్‌కు నోట్ల కట్టలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయినట్టు అభియోగాలున్నాయి. దీనిపై ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. రేవంత్‌రెడ్డితోపాటు సెబాస్టియన్, ఉదయ్‌సింహ, సండ్ర వెంకటవీరయ్యతోపాటు రూ.50 లక్షలు సమకూర్చారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వేం కృష్ణకీర్తన్ తదితరులపై కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే ఓటుకు నోటు కేసులో మనీ లాండరింగ్ జరిగినట్టు గుర్తించిన ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా నాంపల్లిలోని ఈడీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. అయితే, ఈడీ కోర్టు విచారణకు నిందితులు కొంతకాలంగా హాజరు కావడం లేదు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో మిగతా నిందితులు సైతం కోర్టుకు హాజరుకాకుండా, గైర్హాజరీ పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. దీనిని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. నిందితులు కోర్టుకు హాజరుకాకుండా దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నారంటూ మండిపడిరది. మరోవైపు, ఏసీబీ నమోదుచేసిన ఓటుకు నోటు కేసు విచారణ కూడా నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో కొనసాగుతున్నది. ఈ కేసులో ఏ-1 నిందితుడిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని, ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

### నాంపల్లి కోర్టులో

## భుజంగరావు లొంగుబాటు

**ఫోన్ ట్యాపింగ్ కేసులో**

**నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ అదనపు ఎస్పీ**

**హైదరాబాద్ నవంబర్ 14(నిఘా న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ అదనపు ఎస్పీ భుజంగరావు గురువారం నాంపల్లి కోర్టులో లొంగిపోయారు. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని కోరుతూ భుజంగరావు దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం న్యాయస్థానం కొట్టివేసింది. గురువారం సాయంత్రం 4 గంటల్లోపు కోర్టులో హాజరు కావాలని ఆదేశించింది. గతంలో అనారోగ్య కారణాలతో భుజంగరావు మధ్యంతర బెయిల్ పొందారు. గురువారం దీని గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో ఆయన నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు.

### ప్రతి ఇంట్లో ఓ పారిశ్రామికవేత్త....

## నియోజకవర్గానికి ఓ పారిశ్రామిక వాడ

మొదటి పేజీ తరువాయి...

రాలేదు. ఆ తర్వాత ఆర్థిక సంస్కరణల కారణంగా ఏపీలోనూ ఐటీని ప్రోత్సహించగలిగాం. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగువారే ఉన్నారంటే అప్పటి విధానపరమైన నిర్ణయమే కారణం అన్నారు. 2047 నాటికి భారత్ నంబర్ వన్ దేశంగా తయారైతే ఏపీ కూడా దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉండాలనే ఈ పాలసీలు తీసుకొచ్చాం. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ప్రాధాన్యత. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా విధానం మార్చుకున్నాం. ఉత్పత్తి వ్యయం తగ్గించటం, బ్రాండ్.. ఇలా అన్ని అంశాల్లోనూ దృష్టి పెట్టాం అని వివరించారు. ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతాం. పెట్టుబడి ప్రాజెక్టులు అనుకున్న సమయానికే మొదలయ్యేలా ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశాం. రియల్ టైమ్‌లోనే అనుమతుల జారీ, సెల్ఫ్ సర్టిఫికేషన్ అంశాన్ని కూడా తీసుకురావాలని భావిస్తున్నాం. సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం. ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నది మా విధానం అని సీఎం అన్నారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీని.. అన్ని రాష్ట్రాల విధానాల్ని అధ్యయనం చేసి రూపొందించాం. ఏ విధానమైనా 2024-29 వరకూ అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటాం అన్నారు.

## పోలీసులు చెప్పేవన్నీ అబద్ధాలు

మొదటి పేజీ తరువాయి...



ఉన్న నరేందర్ రెడ్డిని గురువారం న్యాయవాదులు కలిశారు. వారి ద్వారా కోర్టుకు నరేందరరెడ్డి అఫిడవిట్ పంపించారు. నేను పోలీసులకు ఎలాంటి వాగ్మూలం ఇవ్వలేదు. రిమాండ్ రిపోర్టులో పోలీసులు చెప్పినవన్నీ నిజం కాదు. నా స్టేట్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకొని విచారణ చేయాలని కోర్టుకు పంపించిన అఫిడవిట్‌లో నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కేబీఆర్ పార్క్ వద్ద మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో తనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బలవంతంగా కారులో ఎక్కించి వికారాబాద్ డీటీసీకి తీసుకెళ్లారు. ఆ సమయంలో పోలీసులు నా స్టేట్‌మెంట్ తీసుకోలేదు. కోర్టులో హాజరుపరిచే 10 నిమిషాల ముందు కొన్ని పేపర్లపై నా సంతకాలు తీసుకున్నారు. నన్ను అక్రమంగా ఈ కేసులో ఇరికించారు. అరెస్టుకి ముందు నాకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. కేటీఆర్ సహా ఇతర ముఖ్యనేతల అదేశాలతో దాడులు చేయించినట్లు పోలీసులు కట్టుకథ చెప్పారు. మరో వైపు నరేందర్‌రెడ్డిని 7 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు వికారాబాద్ జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం విచారణ జరగనుంది.

# పురుగుల అన్నం పెడితే...జైలు ఖాయం

మొదటి పేజీ తరువాయి...

తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ భారత తొలి ప్రధానే కాదు, దేశాన్ని ప్రపంచం ముందు గొప్పగా చూపించిన నేత అని, నవీన భారత రూపశిల్పి నెహ్రూ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వర్సిటీలకు ఉపకులపతులను నియమించాం. విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ టీచర్లకు ఉన్న అర్హత ప్రైవేటు ఉపాధ్యాయులకు లేదు. అయినా పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడానికి ఇష్టపడట్లేదు. ప్రభుత్వ బడుల ప్రతిష్ఠ పెంచే బాధ్యత టీచర్లదే. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో విద్యార్థులను కలిసి సమస్యలు తెలుసుకోవాలి. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 7 వరకు విజయోత్సవాలు నిర్వహిస్తున్నాం. అనుకున్న విధంగా బాలల దినోత్సవం రోజున ఉత్సవాలు ప్రారంభించాం అన్నారు. అధికారులు జిల్లాల్లో రెండు రోజుల పాటు పాఠశాలలను పర్యవేక్షించాలి. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలి. హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి అన్నం పెట్టాలి. దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకునేది లేదన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతాం. గత సీఎంను ఏనాడైనా మీ రు చూశారా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను ఏనాడైనా చూశారా,



ఈ రోజు మీ రేవంత్ అన్న మీ తో చేయి కలిపాడా.. లేదా? దేశానికి ఆదర్శంగా ఉంటామని.. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాబోమని విద్యార్థులు ప్రమాణం చేయాలని సీఎం కోరారు. ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాల్లో ఇటీవల జరుగుతోన్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విద్యార్థులు తినే ఆహారంలో కల్తీ జరుగుతోంది. విద్యార్థులు తినే భోజనంలో పురుగులు, బల్లులు వస్తున్నాయి. ఇక నుండి హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టకపోతే జైలుకు పంపుతాం. విద్యార్థులకు గ్రీన్ ఛానెల్ ద్వారా కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలి. విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి ఆహారం పెట్టాలి. ముఖ్యమంత్రి, మంత్రులు తినే సన్న బియ్యమే గురుకులాల విద్యార్థులకు భోజనం పెడుతున్నాం. ఎక్కడైనా విద్యార్థులకు దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకోం' అని సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో 60 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని.. ఈ విద్యార్థులే రాష్ట్ర భవిష్యత్ అన్నారు. ఇందులోనే కాబోయే ఇంజనీర్లు, డాక్టర్లు, ముఖ్యమంత్రులు ఉన్నారన్నారు. ఈ వేదికగా మీ కళల్ని ప్రదర్శించే అవకాశం నాడు ఇచ్చారా..? కానీ మీ రేవంత్ అన్న మిమ్మల్ని కలుసుకున్నాడు. మీ తో ఉన్నాడని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫామ్ హౌస్‌లో పడుకున్న కేసీఆర్‌కు వినపడేలా విద్యార్థులు చప్పట్లు కొట్టాలని ఈ సందర్భంగా స్టూడెంట్స్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పండగ పేరుతో సారా బుడ్లతో దొరికిన వారికి శిక్ష తప్పదని పరోక్షంగా కేటీఆర్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### మా ఊరికి కలెక్టర్ వస్తున్న

## విషయమే తెలియదు

**హైదరారాబాద్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** లగచర్ల ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏ1గా ఉన్న బీఆర్ఎస్ నేత సురేష్‌కు అసలు భూమి లేదని వికారాబాద్ కలెక్టర్ తేల్చారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ ఇచ్చిన నివేదికలో కీలక అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సురేష్, అతని సోదరుడు మహేష్‌కు ఎలాంటి భూమి లేదని నివేదిక పేర్కొన్నట్లు సమాచారం. అదుపులోకి తీసుకున్న 42 మంది నిందితుల్లో 19 మందికి భూమి లేదని కలెక్టర్ గుర్తించి, తెలియచేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ దాడి ఘటనలో ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా 16మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇదిలావుంటే తెలంగాణలో వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటన సంచలనం సృష్టిస్తోంది. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర రెవెన్యూ సిబ్బందితో గ్రామస్తులు తిరగబడి దాడి చేయడం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటన వెనక రాజకీయ కుట్ర ఉందని అనుమానిస్తోన్న ప్రభుత్వం లగచర్ల ఘటనను సీరియస్గా తీసుకుని సమగ్ర దర్యాప్తుకు ఆదేశించింది. లగచర్ల ఘటనలో ఇప్పటికే బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరు కూడా ఈ ఘటనలో తెరపైకి వచ్చింది. ఈ పరిమాణాల నేపథ్యంలో లగచర్ల గ్రామంలో రాష్ట్రంలో ఒక్కసారిగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామస్తులు మీ డియా ముందుకు వచ్చారు. లగచర్ల గ్రామ ప్రజలు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీ డియాతో మాట్లాడారు. 'మా గ్రామానికి ఫార్మా కంపెనీ వస్తుందని ప్రచారం చేశారు. ఫార్మా కంపెనీ పెడితే మా భూములు కోల్పోతాం. మా భూములు లాక్కోవాలని చూస్తున్నారు. మాకు ఫార్మా కంపెనీ వద్దు. ఫార్మా కంపెనీ వలన మాకు రోగాలు వస్తాయని అన్నారు. అసలు కలెక్టర్ మా ఊరికి వస్తున్నాడని మాకు తెలియదు. మేము ఎవరిపై దాడులు చెయ్యలేదు. మాపై, మా కుటుంబాలపై దాడులు చేశారు. పోలీసులు మా కుటుంబ సభ్యులను అరెస్ట్ చేశారు. వాళ్లను వెంటనే విడుదల చెయ్యాలి. మాకు ఏం జరిగిన ఫార్మా కంపెనీ ఏర్పాటుకు భూములు ఇచ్చేది లేదని అన్నారు. లగచర్ల ఘటన రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోన్న వేళ ఏకంగా ఆ గ్రామ ప్రజలకు మీ డియా ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది.

## చట్టసభలకు 21 ఏళ్లకే పోటీ చేయాలి

మొదటి పేజీ తరువాయి...

కూడా రాణిస్తారని బలంగా నమ్ముతున్నా. మాక్ అసెంబ్లీ తీర్మానాల్లో ఈ అంశాన్ని కూడా చేర్చి రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందులోభాగంగా మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు సమాజానికి చాలా అవసరం అని అన్నారు. అలాగే శాసన సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, సమాధానాలు. ఇతర అంశాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. విపక్షాలు ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం వారి బాధ్యతని గుర్తు చేశారు.లీడర్ ఆఫ్ ది హౌస్, లీడర్ ఆఫ్ ది అపొజిషన్ ఇద్దరికీ సమాన అవకాశాలు ఉంటాయని, సభను సమర్ధవంతంగా నడిపే బాధ్యత స్పీకర్ పై ఉంటుందని అన్నారు. అలాగే విపక్షాలు ఆందోళన చేసినా ప్రభుత్వం సమన్వయంతో సభను నడిపించేలా చూడాలని కానీ దురదృష్టవశాత్తు ఈరోజుల్లో కొందరు సభను ఎలా%శీ% వాయిదా వేయాలా అనే విధంగా చేస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. మాక్ అసెంబ్లీని స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన మీ అందరినీ అభినందిస్తున్నానని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, అగ్రికల్చర్ రెవల్యూషన్ తీసుకొచ్చారని, వారి వల్లే మనకు సమాజంలో ఇవాళ అవకాశాలు వచ్చాయని ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు.



దేశంలో నిర్బంధ విద్య అమలు చేసేందుకు సోనియా గాంధీ, మన్మోహన్ ఎంతో సింగ్ కృషి చేశారని 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కును అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీ గారిది అని ప్రశంసించారు. ఇక ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేసేందుకు 25 ఏళ్ల వయసు నిబంధన ఉందని, 21 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తే యువత రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉంటుందని విద్యార్థులకి తెలిపారు. మాక్ అసెంబ్లీలో ఇలాంటి బిల్స్ ను పాస్ చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### రుషికొండపై నిర్మాణాలు...

## జగన్ విధ్వంసానికి పరాకాష్ట

మొదటి పేజీ తరువాయి...

నిర్మించారని, ఫర్నిచర్ ఖరీదు రూ. 22 కోట్లు వ్యయం చేశారన్నారు. ముందు టూరిజం రిసార్ట్ అని చెప్పి ఆ తరువాత జీవో ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రికి క్యాంప్ ఆఫీస్‌ను వెతికేందుకు ఒక కమిటీ వేసి రుషికొండ ప్యాలెస్‌ను సిఎంకు కేటాయించాలని కమిటీ సిఫార్సు చేసిందని, బాత్ రూంలో కమ్ ఔట్ ఖరీదు రూ. 16 లక్షలు అంట అని విష్ణుకుమార్ రాజు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన కట్ ఔట్‌కు రూ.11 లక్షలు ఖర్చు అయిందని, ఈ కట్ ఔట్‌లో స్పెషాలిటీ ఏమిటి అని అడిగితే ఆటో వాషింగ్ అని చెప్పారని, నాప్‌కిన్ వాడాల్సిన అవసరం లేదు అని చెప్పారని విష్ణుకుమార్ రాజు అన్నారు. స్నానం చేసేటప్పుడు 3 వే మిక్సింగ్ షవర్ ఖరీదు 4 లక్షల 3 వేల రూపాయలని, మెయిన్ డోర్ ఖరీదు రూ. 24 లక్షలు, డోర్‌కు ఉండే గ్రిల్ రూ. 12 లక్షలు, మార్బుల్ ఫ్లోరింగ్ చదరపు మీటరు రూ.37 వేల 706. కళింగ బ్లాక్‌లో మెయిన్ డోర్, గ్రిల్ కలిపి రూ.57 లక్షలు, వియత్నాం మార్బుల్ ఫ్లోరింగ్ చదరపు మీటరుకు తెల్ల మార్బుల్ రూ.79 వేలు ఖర్చు చేశారని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. ఈ క్రమంలో రేపు (శుక్రవారం) జీరో అవర్‌ను రద్దు చేసి దీనిపై చర్చ పెడదామని స్పీకర్ అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు మాట్లాడుతూ ఈ రోజు తాను కూడా మాట్లాడుతానని తనకు రేపు అవకాశం ఉండదని ఆయన అన్నారు. రేపు మళ్ళీ జీరో అవర్ ఉండదు కదా అన్న రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యలకు స్పీకర్ అంగీకరించారు. మళ్లీ విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ ఏమి చేయనిదానికి చంద్రబాబును 53 రోజులు జైలులో పెట్టారని, తెలుగు వాళ్ళు ప్రపంచ వ్యాప్తంగా బాధపడ్డారని అన్నారు. మరి ఇంత దుర్వినియోగం చేసిన జగన్ జీవిత కాలం జైలులో ఉంచాలి కదా అని విష్ణు కుమార్ రాజు అన్నారు. అధికార దుర్వినియోగంపై ప్రజలు తగిన బుద్ధి చెప్పారని దీనిపై వెంటనే చర్చ చేపట్టి జగన్‌ను జైల్లో పెట్టాలని విష్ణు కుమార్ రాజు అన్నారు. సుప్రీంకోర్టుకు కూడా అబద్ధం చెప్పారు. రఘురామ కృష్ణం రాజు రుషికొండపై తాను హైకోర్టుకు వెళ్లానని, తనపై సుప్రీం కోర్టుకు కూడా అబద్ధం చెప్పారని రఘురామ కృష్ణం రాజు అన్నారు. సీఎం నివాసం కోసం అని చెబితే అది అబద్ధం అని కోర్టుకు చెప్పారన్నారు. అప్పటి వరకు టూరిజం ప్రాజెక్టు అని చెప్పి ఆ తరువాత సిఎంకు నివాసం అని చెప్పారన్నారు. అధికారుల కమిటీ వెళ్తుంటే వాళ్లకు రుషికొండ నివాసం కనిపించిందట. వెంటనే వాళ్ళు రుషికొండ సీఎం నివాసానికి పనికొస్తుందని చెప్పారన్నారు. రూ. 400 కోట్లు పెట్టి జగన్ రాజకీయ సమాధి కట్టుకున్నారని, మనం నెగెటివ్‌లో కూడా పాజిటివ్ వెతుక్కోవాలన్నారు. ఈ ప్యాలెస్ కట్టడం వలనే జగన్ పతనం ప్రారంభమైందన్నారు. ఈ కట్టడాన్ని మంచి భవనంగా తీర్చి దిద్దాలన్నారు. అందరి మనోభావాలను తెలుసుకున్న తరువాత దీనిపై సోమవారం ప్రత్యేక చర్చ చేపట్టాలని నిర్ణయం తీసుకుందామని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. దీంతో రుషికొండపై చర్చ ముగిసింది.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో...

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి విచారణ

మొదటి పేజీ తరువాయి...

విచారించారు. ప్రస్తుత నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులైన మదన్ రెడ్డి, రాజ్ కుమార్ ఫోన్ల ట్యాప్ చేయడంపై పలు పశ్నలు సంధించారు. ఈ ఇద్దరి ఫోన్‌లు ట్యాప్ చేసినట్టు వచ్చిన రిపోర్టును లింగయ్య ఎదుటపెట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా డబ్బు తరలింపుపైనా ప్రశ్నలు సంధించారు. విచారణ అనంతరం చిరుమర్తి లింగయ్య మీ డియాతో మాట్లాడారు. పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పానని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తనకు తెలిసిన అధికారి కాబట్టి నేను గతంలో అడిషనల్ ఎస్పీ తిరుపతన్నతో మాట్లాడాను. మదన్ రెడ్డి, రాజ్ కుమార్ ఫోన్ నంబర్లు తిరుపతన్న అడిగారు. వారిద్దరి ఫోన్ నంబర్స్ నా అనుచరుల వద్ద తీసుకుని అతనికి ఇచ్చాను. నంబర్లు ఎందుకు అడిగావని నేను తిరుపతన్నను ప్రశ్నించా. కానీ మునుగోడు ఎన్నికల సమయంలో ప్రచారం ఎలా జరుగుతుందని తిరుపతన్న నన్ను అడిగారు. ప్రచారం బాగానే జరుగుతోందని నేను ఫోన్లో చెప్పా. ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరుల ఫోన్ ట్యాప్ చేశారనేది అవాస్తవం. మీ డియాలో ఎక్స్‌పోజ్ అవ్వాలనే ఉద్దేశంతో కొంతమంది నాపై తప్పుడు కామెంట్స్ చేస్తున్నారు. ఈ కేసులో ఎప్పుడు విచారణకు పిలిచినా పోలీసులకు నేను సహకరిస్తా. ఈ కేసుతో నాకు ఎటువంటి సంబంధం లేదు. తిరుపతన్నతో మాట్లాడిన కాల్ లిస్ట్ ఆధారంగానే నన్ను ప్రశ్నించారు. పోలీసుల దగ్గర ఏదో ఆధారం ఉంది కాబట్టే నన్ను విచారించారని భావిస్తున్నా. నా స్టేట్మెంట్‌ను వీడియో రికార్డ్ చేశారు. ఎప్పుడు విచారణకు పిలిచినా సహకరిస్తాఅ ని చెప్పారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలైన బొల్లం మల్లయ్య, పైళ్ల శేఖర్ రెడ్డికి సైతం పోలీసులు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. చిరుమర్తి లింగయ్య విచారణ తర్వాత మల్లయ్య, శేఖర్ రెడ్డిలను విచారించే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటిసారిగా రాజకీయ నేతలను పోలీసులు విచారిస్తున్నారు. ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాజీ ఎమ్మెల్యే లింగయ్య విచారణ తర్వాత మరో మాజీ మంత్రికి పోలీసులు నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది.



### ప్రధానికి ముఖం చూపించలేనోళ్లు...

## మేము ఏం చేయాలో చెప్తారా!

మొదటి పేజీ తరువాయి...

ఉండగా ప్రధాన మంత్రి రాష్ట్రానికి వస్తే స్వాగతం పలకలేని మొఖాలు ఇవాళ మేమేం చేయాలో చెప్తయా, అని కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ మాకు అక్కర్లేదని అన్నారు.గురువారం ఆయన మీ డియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించారు. అందుకే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తోందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని, గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందని ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని కిషన్ రెడ్డి అన్నారు. అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది తమ డిమాండ్ అని అన్నారు. కాళేశ్వరం మీ ద సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని, సీఎం రేవంత్ రెడ్డి విచారణ కోరారా అని ప్రశ్నించారు. గవర్నర్ నిర్ణయం తీసుకోవాలంటే లీగల్ ఒపీనియన్ అనేది ఉంటుందని చెప్పారు. అమృత్ టెండర్లపై జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ తామే కోర్టుకు వెళ్లామని గుర్తు చేశారు. ప్రజలతో తప్ప ఏ పార్టీతో బీజేపీ ములాఖత్ కాలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. వైఫల్యాలను, అసమర్థత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని, కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్‌కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ మీ ద దాడి తప్పు, కానీ గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో జరిగిన ఘటన అని, ఆయన తన ప్రజలతో మాట్లాడాలని కిషన్ రెడ్డి సూచించారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని, ఒక్క అవినీతి, కుంభకోణం ఆరోపణ లేకుండా బీజేపీ, శివసేన ప్రభుత్వ పాలన సాగిందని కిషన్ రెడ్డి అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో బొగ్గు శాఖ, గనుల శాఖ విడివిడిగా పెవిలియన్లు ఏర్పాటు చేశామన్నారు. కోల్ ఇండియా ప్రపంచంలోనే 3వ అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారని, ఇది ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. బొగ్గు వెలికితీత ముగిసిన తర్వాత ఆ గనులను పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడేలా ఎలా తీర్చిదిద్దాలి అన్న విషయంపై పనిచేస్తున్నామని చెప్పారు. బొగ్గు పరిశ్రమలో ప్రమాదాలు లేకుండా కార్మికుల క్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యక్రమాలు రూపొందించామన్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు కోల్ ఇండియా ఫౌండేషన్ డే ఉత్సవాలు నిర్వహిస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ అవసరాలకు 95 శాతం రాగి దిగుమతులు చేసుకుంటున్నామని, నిత్యజీవితంలో కాపర్ వినియోగం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాపర్ సహా అనేక ఖనిజాలు, ధాతువులు, క్రిటికల్ మినరల్స్ విషయంలో ఆత్మనిర్భర్, స్వయం సమృద్ధి సాధించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రిటికల్ మినరల్స్‌లో లిథియం ఒకటని, దాన్ని వెలికి తీయడం కష్టతరమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ క్రమంలో కాబిల్ సంస్థను ఏర్పాటు చేశామని, ఇది వివిధ దేశాలు సందర్శించి లిథియం నిక్షేపాల వెలికితీత గురించి తెలుసుకుంటుందన్నారు. సముద్రగర్భంలో ఉన్న ఖనిజాల వెలికితీత గురించి వేలం ప్రక్రియ నిర్వహిస్తామని, లిథియం విషయంలో ఆస్ట్రేలియా, అమెరికా, అరబ్ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని కిషన్ రెడ్డి తెలిపారు.

### అసెంబ్లీకి రాకుండా...

## జగన్ పారిపోయారు: టీడీపీ

**అమరావతి నవంబర్ 14 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో గురువారం వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా పారిపోయారంటూ మంత్రి డోలా ఎద్దేవా చేశారు. మంత్రి డోలా వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014 ,19 మధ్య నాటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పారిపోలేదా, అంటూ టీడీపీ సభ్యులను వైసీపీ సభ్యులు నిలదీశారు. దీంతో వైసీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. గత ప్రభుత్వంపై చంద్రబాబు రెండేళ్లు సభలో ఉండి పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన తల్లిని అవమానించడం తోనే సభను నుంచి ఆయన చాలెంజ్ చేసి వెళ్లి పోయారన్నారు. అయినా చంద్రబాబు అసెంబ్లీకి రాకున్నా తమ పార్టీ ఎమ్మెల్యేలు వచ్చారన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ వెంటనే ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ జోక్యం చేసుకున్నారు. తల్లిని అవమానించిన వారిని తాము ప్రోత్సహించమని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వారికి టికెట్లు ఇస్తే, ప్రోత్సహించినట్లు కాదా అని బొత్స సత్యనారాయణను ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు.

## సూర్యనగర్ లో కార్పొరేటర్ పర్యటన



**ఉప్పల్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ సూర్య నగర్ కాలనీలో కార్పొరేటర్ రజిత రెడ్డి విస్తృతంగా పర్యటించారు. సూర్యనగర్ వాసులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలపై చర్చించారు. అనంతరం బస్తిలో జరుగుతున్న డ్రైనేజీ పైపు లైన్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. డ్రైనేజీ పైపు లైన్ నిర్మాణంలో ఏర్పడిన సాంకేతిక సమస్యలపై వెంటనే వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి పనులు సజావుగా సాగేలా చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మూర్తి దీక్షిత్ శర్మ రత్నం లింగం పల్లి రామకృష్ణ, దేవి రెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి, కంచెమీద శ్రీనివాస్ అన్వర్ పాష, బోడిగా మలేష్ భాస్కర్ రెడ్డి, జనగాం రామకృష్ణ చింతకింది శ్రీనివాస్ ఫకీర్ కృష్ణ పాల్గొన్నారు.

## డిజీ పురం హైస్కూల్ ల్లో బాలల దినోత్సవం



**సంత బొమ్మాలి, నవంబర్ 14 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాటి బాలలే రేపటి పౌరులని బాలల భవిష్యత్ పైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని తెలిపారు.విద్యార్థులు వేసిన గాంధీ, నెహ్రూ, భగత్ సింగ్,ఝాన్సిలక్ష్మీబాయి వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి లక్ష్మి,నాగేశ్వరరావు, పార్వతి ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు విజయలక్ష్మి,రవికుమార్, మార్కండేయులు, దయాసాగర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఇల్లందులో ఘనంగా బాలల దినోత్సవం



**ఇల్లందు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** ఇల్లందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సంజయ్ నగర్ లో ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ ఎం.దుర్గారావు ఆధ్వర్యంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్డ్రన్స్ డే లేదా బాలల దినోత్సవం ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలన్న నెహ్రూ ఆకాంక్ష రూపమే ఈ బాలల దినోత్సవం అన్నారు. మన దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి అయిన జోహార్ లాల్ నెహ్రూ కి పిల్లలంటే ఎంతో ప్రేమ అని అందుకే ఆయన పుట్టిన రోజున అంటే నవంబర్ 14న భారతదేశంలో బాలల దినోత్సవం నిర్వహించుకుంటామన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు నోట్ బుక్స్ బిస్కెట్ చాక్లెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి టి ఎం శివకృష్ణ పి.రాజమణి. ఎం.మౌనిక ఎం.నాగమణి ఆర్.ఓదమ్మ సావిత్రి శ్రీకాంత్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ఘనంగా బాలల దినోత్సవం




**పెబ్బేరు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీకృష్ణవేణి పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠ్యాంశాలను బోధించారు. పలువురు దేశ, జాతీయ నాయకుల వేషధారణతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించి విద్యార్థులంతా భావితరాలకు వారి తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫారుక్, రామకృష్ణ, హరీష్, పిఈటి అనిల్, తిరుమలేష్, పద్మ, శశికళ, సల్మా, ప్రవళిక, తేజ, జ్యోతి, మానస,మహాలక్ష్మి,అంకిని, కల్పన విద్యార్థులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని ఏకశిల ఇంటర్నేషనల్ స్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు స్కూల్ ఇంచార్జి శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

*-ఇటిక్యాల, నవంబర్ 14 (నిఘా న్యూస్):*

# అక్రమ అరెస్టులు సరికాదు

### బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి



**ముస్తాబాద్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** అక్రమంగా అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని రైతులను వెంటనే విడుదల చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏద్దండి నర్సింహా రెడ్డి డిమాండ్ చేశారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, రైతుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నచ్చక తన నియోజకవర్గంలో ప్రజలు తిరుగుబాటు చేస్తే అది జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు అరెస్టులతో భయపెట్టాలని చూస్తే అది మూర?త్వం చర్యగా భావిస్తున్నామని వెల్లడించారు. వెంటనే నరేందర్ రెడ్డితో పాటు రైతులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తే ప్రజలే ఆదరిస్తారని తెలిపారు. అంతే కాని అక్రమ కేసులు పెట్టి టిఆర్ఎస్ నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తే భయపడేవారు ఎవరు లేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు భరత్, ముక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై బెల్ట్, ఐడి కార్డులు పంపిణీ



**ముస్తాబాద్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు,ఐడి కార్డులను సొంత ఖర్చులతో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తాడేపు కొమురయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కోసం ఎలాంటి సహాయం అయినా చేయడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.ఇంటి నిర్మాణానికి పునాది ఎంత అవసరమో అలా ఒక విద్యార్థి భవిష్యత్ కు ప్రాథమిక విద్య కూడా అంతే అవసరమని తెలియజేశారు.నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని, వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి అందుకు తగినట్టుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థుల ఉన్నతంగా వెలగడానికి తల్లిదండ్రుల సహకారం కూడా ముఖ్యమని తెలియజేశారు.పాఠశాలకు ఏ అవసరం ఉన్న అండగా ఉండి పాఠశాల అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని బాలల దినోత్సవం సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు భాను, దశరథం, నవీన్,వంశీ, నవీన్, కుమార్, మారుతి,నవీన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీడి మామిడి రైతులకు ఇన్సూరెన్స్ పై అవగాహన

### ఉద్యాన శాఖ విస్తరణ అధికారి జీ.సంధ్యా రాణి



**శ్రీకాకుళం, నవంబరు 14 (నిఘా న్యూస్):** జీడి పంటకు భీమా రుసుం హెక్టారుకు రూ.4వేలు చెల్లించి ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోతే నష్ట పరిహారం పొందాలని టెక్కలి ఉద్యావన శాఖ విస్తరణ అధికారి గురుబెల్లి సంధ్యారాణి కోరారు.గురువారం టెక్కలి మండలం మేఘవరం పంచాయతీ గిరిజన గ్రామాల్లో ఎన్డీఏ కూటమి సభ్యులు బిజెపి మోర్చా జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు,టిడిపి సీనియర్ నాయకులు యల్ల మల్లేశ్వరరావు, జన్ని అప్పన్న,జోగారావు,బిజెపి మండల కార్యదర్శి శాసనపురి శ్రీను, లంబ కొండలరావు తదితరులతో ఆమె కలిసి పర్యటించడం జరిగింది. మన జిల్లాలో 50 వేల ఎకరాల్లో జీడి మామిడి సాగు చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం తీసుకురావడం జరిగిందన్నారు.గిరిజన ప్రాంతాలకు చెందిన రైతులు హెక్టారుకు నాలుగు వేలు రూపాయలు ఇన్సూరెన్స్ చేయించుకున్నట్లయితే రూ.80 వేలు వరకు నష్ట పరిహారంగా పొందవచ్చు అన్నారు.జీడి రైతులు 25 సెంట్లు భూమి నుండి హెక్టార్ భూమికి ఇన్సూరెన్స్ చేసుకున్నట్లయితే ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంట నష్టపోతే రైతులు చెల్లించిన ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రకారం పంటల భీమా వర్తిస్తుందని అన్నారు. జీడి, మామిడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ పథకాన్ని జీడి మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మోర్చ జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు తెలిపారు.

# లగిచర్ల రైతులది ధర్మాగ్రహం

- ఫార్మా కోసం పచ్చటి పొలాలు నాశనం చేయడం తగదు
- రైతులను బేషరతుగా విడుదల చేయాలి
- విసికె, ప్రజాసంఘాల డిమాండ్



**హన్మకొండ, నవంబర్ 14 (నిఘా న్యూస్):** కొడంగల్ నియోజకవర్గం లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలని విసికె రాష్ట్ర అధ్యక్షులు డా.జిలుకర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల కోసం పచ్చటి పొలాలను నాశనం చేయడానికి ఒప్పుకోమని హకీంపేట పోలేపల్లి, లగచర్ల రైతులు గత ఆర్నెళ్లుగా పోరాడుతున్నా ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం వల్లనే జిల్లా కలెక్టర్, ఇతర అధికార యంత్రాంగం మీద ప్రజలు కన్నెర్ర చేశారని ఆయన అన్నాడు. రైతుల పోరాటాన్ని అణచివేయడానికి బిఆర్ఎస్ నాయకుల మీదికి చర్చను మల్లిస్తుందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతుంటే, రేవంత్ రెడ్డి అందుకు విరుద్ధంగా పని చేస్తున్నాడని అన్నారు. దళిత, గిరిజనులు, బిసిల భూములు లాక్కోవడం సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించాడు. గద్దర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు కోండ్ర నర్సింగరావు మాట్లాడుతూ పటాన్‌చెరు, మేడ్చల్, కుత్బుల్లాపూర్ లాంటి చోట ఇప్పటికే ఫార్మా కంపెనీల వల్ల కాలుష్యం పెరిగి ప్రజల ప్రాణాలు పోతున్నాయని, ఇప్పుడు లగచర్లలో ఫార్మా కంపెనీలు పెట్టి ఎంతమందిని చంపుతారని ప్రశ్నించాడు. ఫారా కంపెనీల ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని భారత్ బచావో నాయకులు వెంగళ్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులది ధర్మాగ్రహమని ఆయన అన్నారు. లగచర్ల రైతుల పోరాటం మహత్తరమైనదని డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. తెలంగాణ రైతాంగం లగచర్ల పోరాటంతో స్ఫూర్తి పొందింది అని ఆయన అన్నారు. మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ మాట్లాడుతూ రైతుల అరెస్టును ఖండించారు. అభివృద్ధి పేరుతో రైతులను భూమికి దూరం చేయొద్దని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో విసికె వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరిపల్లి ఆనంద్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కన్నాల రవి, గద్దర్ విగ్రహ కమిటీ నాయకులు ఎబ్బెజర్ తదితరులు పాల్గొన్నారు.

# శానిటరీ మేస్త్రీలను విధుల్లోకి తీసుకోవాలి



**శ్రీకాకుళం, నవంబరు 14 (నిఘా న్యూస్):** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో సానిటరీ మేస్త్రీ లను విధుల్లోకి తీసుకోవాలని లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి.తిరుపతిరావు,ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పలరాజు అధ్యక్షుడు కె.వేణుగోపాల్ రావు మున్సిపల్ అధికార యంత్రాంగాన్ని హెచ్చరించారు. మున్సిపల్ శానిటరీ మేస్త్రీలు, పారిశుధ్య కార్మికులు రెండు రోజులు నుంచి సమ్మెలో ఉన్న మున్సిపల్ కమీషనర్,హెల్త్ ఆఫీసర్ స్పందించకుండా ప్రజల ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా పనిచేస్తున్నారు. అని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని శ్రీకాకుళం నగర పాలక సంస్థ కార్యాలయం దగ్గర ఆందోళనలు చేశారు. అనంతరం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ని కలిసి సమస్య పరిష్కారం చేసి శానిటరీ మేస్త్రిలు పెదాలపు మోహన్ కృష్ణ,అల్లు ఉపేంద్ర పెసల రాములను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేస్త్రుల సంఘం నుండి అధ్యక్షుడు ముద్దాడ. రామారావు, అల్లు రవి, మున్సిపల్ యూనియన్ నాయకులు జె.గురుమూర్తి, ఎన్.పార్థ సారథి, ఆర్.గణేష్, డి.రమణ, రసూల్, సోగ్గాడు, అర్జీ గణేష్, సురేష్, తిరుమల రావు, సూర్య కల, సీతమ్మ, అర్జీ.లక్ష్మి, సరస్వతి సోషల్ మీడియా ప్రతినిధి అరుగుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆర్ఎంపి, పిఎంపిలు ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా తమ ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో జిల్లా వైద్యాధికారులు తనిఖీలు చేసి పలు ఆర్.ఎం.పి, పి.ఎం.పి క్లినిక్ లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే పనిచేయాలని వారికి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రిస్క్రిప్షన్లు, పరీక్షలు నిర్వహించకూడదని తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవితో మాట్లాడి భవిష్యత్తులో ఆర్.ఎం.పి, పి.ఎం.పి లు నిబంధనలకు విరుద్ధంగా పని చేయకుండా చూస్తామని తెలిపారు.

## మల్కాపూర్ లో ఘనంగా బాలల దినోత్సవం



**పటాన్ చెరు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని పిల్లలకు వ్యాస రచన, చిత్ర లేఖనం, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన పిల్లలకు జడ్జి బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ చిన్నారులు వివిధ రకాల రాష్ట్రాల ప్రజల వేషధారణ తో ఆకట్టుకోవడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి జిల్లా బాలల పరిరక్షణ అధికారి రత్నం, చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరిగి వైద్య పరీక్షలు




**కోరుకొండ, నవంబర్ 14 (నిఘా న్యూస్):** ఎన్సీడీసీబీ 3.0 కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె వెంకటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, కొండ గుంటూరు గ్రామంలో రాజానగరం మండలంలో పాల్గొన్నారు. ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్పి ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి అన్ని రకాల వ్యాధులపై అవగాహన కల్పిస్తూ క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తూ షుగర్ బీపీ పరీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మౌనిక డాక్టర్ శ్యామ్ డాక్టర్ హరి, ఎం పి హెచ్ ఈ ఓ బి రాజు, ఎంపీహెచ్ఎస్ ఎన్వివి రమణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వివేకానంద యువక్ సంఘ్ అధ్యక్షులుగా ఈరెల్లి



**చిలుకానగర్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** చిలుకానగర్ స్వామి వివేకానంద యువక్ సంఘ్ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఈరెల్లి రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా ఇంద్రాల రమేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. స్వామి వివేకానంద యువక్ సంఘ్ ఆధ్వర్యంలో అందరినీ కలుపుకు పోయి అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.ఈ సమావేశంలో ఫౌండర్స్ కటకం శ్రీకాంత్, థాకుర్ ఉమేష్ సింగ్, కటకం సంజయ్,అడ్వైజర్ ముక్కాల రామకృష్ణ ముక్కల హరికృష్ణ,గనోరే రాజు, చిలివెరు సత్య నారాయణ, దండుగుల స్వామి,తమ్మల పరమేష్,అలే నరేంద్ర, శరత్ బాబు లక్ష్మన్, ప్రకాష్, నరేష్, అఖిల్, మహేష్, బోయ రమేశ్. సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చడమే లక్ష్యం

### మిర్జాల్ గూడలో 17లక్షలతో రోడ్డు పనులు ప్రారంభం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, నవంబర్ 14 (నిఘా న్యూస్):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే తమ లక్ష్యమని మల్కాజిగిరి నియోజక వర్గం శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధి మిర్జాల్ గూడా లో 17 లక్షల రూపాయల వ్యయంతో రూపొందించిన సిసి రోడ్డు నిర్మాణం పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ జిహెచ్ఎంసి ఏఈ దివ్య జ్యోతి మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా కళ్యాణం



**పెబ్బేరు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** కార్తీక మాసం చతుర్దశి తిథిని పురస్కరించుకొని బాలరాజు, కవిత దంపతులు,శంకర్,లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో గురువారం పెబ్బేరు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వేప, రావి వృక్షాలకు నిర్వహించిన కళ్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఆలయ అర్చకులు కిట్టు స్వామి అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలోని ఉసిరి చెట్టు కింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు.అదే విధంగా మహిళలు కార్తీక మాసం సందర్బంగా పిండి ప్రమిదలతో దీపాలు వెలిగించారు. మధ్యాహ్నం ఉసిరి చెట్టు కింద వన భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అరవైశ్య సంఘం సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

### ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సభ్యుడు నగేష్ షెట్కార్



**పెద్ద శంకరంపేట, నవంబర్ 14 (నిఘా న్యూస్):** పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని వాటిని ప్రజలు వినియోగించుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక మాజీ సభ్యుడు నాగేష్ శేట్కార్ అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట మండలం బూరుగుపల్లి తాండకు చెందిన ధాన్యానాయక్ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 40 వేల రూపాయల చెక్కును లబ్ధిదారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు కర్నె శ్రీనివాస్, ఓబీసీ నాయకుడు జనార్ధన్ సంగమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా బాలల దినోత్సవం



**పెద్ద శంకరంపేట, నవంబర్ 14 (నిఘా న్యూస్):** శంకరంపేట మండలంలో సంస్కర్ పాఠశాల లో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారాం దేశ్ పాండే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాలలోని చిన్నారులకు గేమ్స్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామని గుర్తు చేశారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు

### నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వడ్డెర సంఘం నాయకులు



**మల్కాజిగిరి, నవంబర్ 14 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి మున్సిపల్ పరిధి మౌలాలి గాంధీనగర్ స్మశాన వాటిక గత 80 సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు పోరాట ఫలితంగా నిధులు కేటాయింపులు జరిగి పనులు ప్రారంభించారు. గురువారం వడ్డెర సంఘం నాయకులు కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి, అయిలమల్లు, స్టేట్ వైస్ చైర్మన్ గండికోట కుమార్, స్థానిక నేతలు వినోద్ యాదవ్, వెంకటేష్, నర్సింగ్ రావు, రమేష్, అజయ్, సంతానం, బీమ్ రాజ్,షేకిల్, ఫైజల్, ఇంతాజ్, బాలరాజ్, రాజు సుధాకర్ అశోక్, తదితరులు హాజరుఅయ్యి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు.

# కొనుగోలు కేంద్రం ప్రారంభించి కిలో ధాన్యం కొనలేదు

- దళారులకు అమ్మితే నష్టపోతాం
- చిన్నపాటి చినుకు పడినా చేసిన కష్టం వృథా
- వెంటనే కొనుగోలు చేయాలని రైతుల విజ్ఞప్తి



**పెబ్బేరు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలో ఆయా గ్రామాల్లో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు అన్నదాతలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.గత పది రోజుల క్రితం వడ్లను రాశిగా పోసి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారు. వారం రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్,మార్కెట్ చైర్మన్, అధికారులు ప్రారంభించారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నా అప్పుడు నాయకులు, అధికారులు వచ్చి కొబ్బరికాయ కొట్టి వెళ్లిపోయారు. కానీ ఇప్పటి వరకు కిలో వడ్లు కూడా కొనలేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే చాలా మంది కర్షకులు వడ్లను రాశిగా పోసి ఆరబెడుతున్నారు. వర్షం వస్తే చేతికి వచ్చిన పంట అమ్ముకునేందుకు కూడా రాదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిష్టవేసిన దళారులు ధాన్యం కొనుగోలు కేంద్రం ఆలస్యం కావడంతో ఇదే అదునుగా భావించిన కొందరు దళారులు క్వింటాలుకు రూ.2,150 నుంచి రూ.2,100 వరకు కొనుగోలు చేస్తున్నారు. కేంద్రం వద్దకే లారీలను తీసుకొచ్చి వెంటనే కంటా చేసి తీసుకెళు_న్నారు. రైతులు కూడా ఏమీ చేయలేక తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ దళారులకు అమ్ముకుంటున్నారు. పంట కోసి పది రోజుల పైనే దాటింది. ధాన్యం ఆర బెట్టి వారం రోజులు అవుతుంది. రాత్రి, పగలు మబ్బులు రావడంతో భయం అవుతుంది. ఏ సమయంలో చిన్నపాటి చినుకు పడినా చేసిన కష్టం వృథా అవుతుంది. వెంటనే కొనుగోలు కేంద్రంను ప్రారంభం చేయాలి రైతులు కోరారు.

# రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన

### ఎంవిఐ వాసుదేవారావు



**పెబ్బేరు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** రోడ్డు భద్రతపై అవగాహన ఉంటే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎంవిఐ (మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్) వాసుదేవరావు అన్నారు.పెబ్బేరు పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా గురువారం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఎంవిఐ విద్యార్థులకు ఆర్టీవో వాసుదేవరావు ట్రాఫిక్ రూల్స్,రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థులకు రోడ్డు సేఫ్టీపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.రహదారి భద్రత నియమాలు పాటించాలని, జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలని తెలిపారు. సైకిల్పై ప్రయాణించే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుంటే ప్రమాద బీమా లభించదని తెలిపారు. ఆటోలో ప్రయాణించే విద్యార్థులు పరిమితికి మించి ఎక్కరాదని, బైక్పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్, కారులో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ,వైస్ చైర్మన్ కర్రేస్వామ, పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య,పిటి కమలాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు



**మల్లాపూర్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** పండిత్ జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతి సందర్బంగా మల్లాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ లోని విగ్రహం వద్ద మాజీ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మొసలి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జోష్ విక్టర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. రాఘవ రెడ్డి, సీతారాం రెడ్డి లతో కలిసి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం యాదగిరి పి.జి.సుదర్శన్ దంతూరి రాజు రాజేష్ డివిజన్ అధ్యక్షులు ఏఎస్.రావు నగర్ - కేశెట్టి ప్రసాద్, చర్లపల్లి - సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, హెచ్.బి.కాలనీ పొలిపాక అంజయ్య మల్లాపూర్ కప్పర సాయి మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి గోపాల్ యాదవ్ పర్వతాలు జానీ భాయ్ లింగం మల్లు ఫసియుద్దీన్ ఎస్.వి.కిట్టు ఫిరోజ్ సంపత్ రింకు వర్మ వినోద్ టిల్లు బాలకృష్ణ శేఖర్ సాయి బాబా మహిళా అధ్యక్షురాలు శైలజ శ్రావణి సోనీ లక్ష్మి సునీత ఇష్రాత్ భాను నీరజ తదితరులు పాల్గొన్నారు.

# ఈటూరు పాఠశాలలో స్కూల్ బ్యాగుల పంపిణీ



**నాగారం, నవంబర్ 14 (నిఘా న్యూస్):** నాగారం మండల పరిధిలోని ఏటూరు గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాలలో ఆర్కే యువ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన గీతరాము యాదవ్ లు పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాగుల పంపిణీ చేసిన అనంతరం విద్యార్థులు అధ్యాపకులతో కలిసి కేకు కట్ చేసి ఆట పాటలతో కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గీత యాదవ్ మాట్లాడుతూ తన భర్త చదువుకున్న పాఠశాలలో బాలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తపరిచారు. అదేవిధంగా తను చదువుకునే సమయంలో మంచి మౌలిక సదుపాయాలు లేవని ,ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య, ఆట వస్తువులు మౌలిక వసతులు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో సరైన అర్హతలు కలిగిన అధ్యాపకులు, మంచి నాణ్యమైన విద్యను అందిస్తారని ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. అనేక మంది ఉన్నత అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,నాగారం మండల ఇన్చార్జ్ ఎంఈఓ ప్రభాకర్, నాగారం మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, చైల్డ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ మెదక్ అధికారి కన్నెబోయిన ఉప్పలయ్య, మంటిపల్లి సతీష్ యాదవ్, మాజీ ఉపసర్పంచి రాంపల్లి సోమన్న, గంగి బిక్షం, కొత్తోజు ఎల్లా చారి, దామోదర్, పేరాల యాదగిరి, పేరాల భాష, బొల్లెద్ల సురేష్, కన్నెబోయిన రాములు, పేరాల చింటూ, బొబ్బిలి మహేష్, బొట్టు సురేష్, వంగూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై ఉద్యమం

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపు




**శ్రీకాకుళం, నవంబరు 14 (నిఘా న్యూస్):** విద్యుత్ స్మార్ట్ మీటర్స్ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ పిలుపు నిచ్చారు. గురువారం కొత్తూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ప్రజల పాలిట ఉరితాళ్ళుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జిల్లాలలో ప్రభుత్వ కార్యాలయాలకు ముందుగా ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించారు.ప్రస్తుతం చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలతో సహా అందరికీ స్మార్ట్ మీటర్లు పెడుతున్నారు. నివాస గృహాలకు మీటర్లు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం కొనసాగిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఆ నేతలు మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చారు. అదానీ, షిర్డీ సాయి సంస్థలతో కుమ్మక్కయ్యి, వేలాది కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడి ఒప్పందాలు చేసుకొని మీటర్లు పెడుతున్నారని నాడు ఆరోపించారు. నేడు టీడీపీ కూటమి ప్రభుత్వం మాట తప్పి మీటర్ల ఒప్పందాలను కొనసాగిస్తూ ప్రతి కనెక్షన్ కు స్మార్ట్ మీటర్ పెట్టడం నమ్మక ద్రోహమే అన్నారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలందరిపై భారం పెరుగుతుంది. ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాలి.బ్యాలెన్స్ పూర్తి కాగానే విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది.పేదలకు అంధకారమే మిగులుతుంది. వ్యవసాయ ఉచిత విద్యుత్తుకు ఎసరపెట్టేందుకే పంపు సెట్లకు మీటర్లు బిగిస్తున్నారు. ఏ భారం ఉండదని పైకి చెప్తున్నా ప్రయివేటు విద్యుత్ ఉత్పత్తి దారులకు దోచిపెడుతూ ప్రజలపై భారాలు వేసేందుకు, ఉచిత విద్యుత్ ను దశల వారీగా తొలగించడానికి ఈ స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకు వచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నిమ్మక అప్పన్న, రమేష్, దుర్గారావు, క్రిష్ణ.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ గజ్జెల



**బాలాపూర్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ గజ్జెల రాంచందర్ సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, కాలనీ వాసులు సుర్వి యాదగిరి గౌడ్, మిరియాల భాస్కర్, బొడ్డు సత్తయ్య, దేవగోని ఉదయ్ కుమార్, చంద్రశేఖర్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డీఎమ్

### బీహెచ్ఈఎల్ డిపో మేనేజర్ సుధ



**పటాన్చెరు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** బీహెచ్ఈఎల్ డిపో నుండి తిరుపతి, చెన్నై, విశాఖపట్నం, కాకినాడ, అమలాపురం, శ్రీశైలం, గుంటూరు, చీరాల రూట్లలో సూపర్ లగ్జరీ, రాజధాని, లహరి బస్సులు నడపబడుతున్న వి.కావున ప్రయాణికులు ఇట్టి దూర ప్రాంత సర్వీసుల గురించి ఏమైనా సూచనలు, సలహాలు ఇవ్వదలచినచో డిపో మేనేజర్ సుధకు తెలుపాలని కోరారు. బిహెచ్ఇఎల్ డిపో నుండి బస్ ఆన్ కాంట్రాక్టు పద్ధతిన వివాహాలకు, శుభకార్యాలకు, విహారయాత్రలకు సూపర్ లగ్జరీ, రాజధాని బస్సులు సరసమైన రుసుములకు అద్దెకు ఇవ్వబడును. కావున ప్రయాణీకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిహెచ్ఇయెల్ డిపో మేనేజర్ విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### పోతుగల్ లో ఘనంగా బాలల దినోత్సవం



**ముస్తాబాద్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని ఎస్సి కాలనీ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బాలల హక్కులు విద్య ప్రాముఖ్యత దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం, 14 నవంబర్ను బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, బాలల హక్కులు, వారి సంక్షేమం వారి భవిష్యత్తు భద్రత గురించి ఆలోచించడానికి సమయం దొరికిన సందర్భం కాబట్టి బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ అనుభవాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మహేశ్వరి శ్రీలత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయంలో కార్తీక మాసం పూజలు



**పెద్ద శంకరంపేట్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** కార్తీకమాసం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మహిళలు గురువారం ఉసిరి తులసి చెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉసిరి తులసి చెట్ల వద్ద ఒత్తుల హెూమం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉసిరి, తులసి చెట్లకు ప్రత్యేకంగా అలంకరణ చేసి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుని అక్కడే వన భోజనాలు చేశారు. మండల పరిధిలోని కొప్పుల్ ఉమా సంగమేశ్వర దేవాలయంలో పలు ఆలయాల్లో కూడా కార్తీకమాస ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

## విజ్ఞాన్ జ్యోతిలో ఘనంగా బాలల దినోత్సవం



**హబ్సిగూడ, నవంబర్ 14 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ రామంతపూర్, వెంకట్ రెడ్డి నగర్ లో బాలల దినోత్సవ వేడుకలు విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హై స్కూల్ లో చిన్నారుల ఆటపాటలతో, డ్యాన్సులతో, ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ వేడుకలలో పాఠశాల చైర్మన్ వేములకొండ సోమశేఖర్ గౌడ్, ప్రిన్సిపల్ రేణుక విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను పరిశీలించిన నేతలు



**తూప్రాన్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపాలిటి పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, కుల, వైద్య, రాజకీయ, సమగ్ర ఇంటింటి సర్వేను, తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి ఆధ్వర్యంలో 12వ వార్డు కౌన్సిలర్ జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజీతో కలిసి 12వ వార్డు సమగ్ర కులగణన సర్వేను నిర్వహించినారు. న్యూమరేటర్ మన్నె భాస్కర్ చేస్తున్న సర్వేను ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మల్లేష్, లింగం యాదవ్, శ్రీకాంత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## కుల గణనను పరిశీలించిన ఆర్డీఓ



**మనోహరాబాద్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ లోని మనోహరాబాద్ మండలం పాలాటలో నిర్వహించిన సమగ్ర కుల గణన గడపగడప కుటుంబ సర్వేను తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి పాల్గొని పరిశీలించారు, మనోహరాబాద్ లో ఎన్యుమరేటర్లు సర్వే ఫారం నింపే విధానాన్ని ఆర్డీవో క్షుణ్ణంగా పరిశీలించి సర్వే ఫారంలో ఎటువంటి తప్పులు రాయకూడదని ఎన్యుమరేటర్లకు ఆర్డీవో జయచంద్ర రెడ్డి సూచించారు.

## విశ్వకర్మ లీడర్ 2024 అవార్డు

### కార్పొరేటర్ పసునూరి భిక్షపతి చారికి అందజేత



**బాలాపూర్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 416జయంతి సందర్భంగా డిల్లీ తెలంగాణ భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన విశ్వకర్మ లీడర్స్ 2024 అవార్డ్స్ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతి చారి ఆయన విశ్వకర్మ లీడర్ 2024 అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఈ అవార్డు ఎంపికచేసిన, సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేటర్ గా తన డివిజన్ ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటూనే, విశ్వ బ్రాహ్మణులు, విశ్వకర్మీయులకు తన శక్తిమేరకు సేవకు అందుస్తున్నానని తెలిపారు. ఈ అవార్డు ఎంపీలు ఈటెల రాజేందర్, మల్లు రవి, జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారీ, ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, సీనియర్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి చేతులమీదుగా అందుకోవడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో.. మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ



**అనంతగిరి, నవంబర్ 14 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో మానసిక వికలాంగుల పాఠశాలతోపాటు అంగన్వాడి పిల్లలకు గురువారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గరిడేపల్లి మురళి ఆధ్వర్యంలో బ్రెడ్, పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బానోత్ సతీష్ గౌరవ అధ్యక్షులు నకరికంటి కరుణాకర్ గౌరవ సలహాదారులు నూకపంగు ఈదయ్య, తూనం. వెంకటేశ్వరరావు, గరిడేపల్లి రాము,హర్ష బాలు,కొత్తపల్లి ఉపేందర్,గరిడేపల్లి మణికంఠ, గోపి, శ్రీరామ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేడ్చల్ డిపోలో డయల్ యువర్ మేనేజర్



**మేడ్చల్, నవంబర్ 14(నిఘా న్యూస్):** ఆర్టీసీ ప్రయాణీకులకు మెరుగైన సేవలు కల్పించేందుకు, వారు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి ఇతరత్రా అంశాలపై తగు సూచనల కోసం నేడు మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు మేడ్చల్ డిపోలో డయల్ యువర్ డిపో మేనేజర్ ప్రోగ్రాం నిర్వహించ నున్నట్లు డిపో మేనేజర్ ఎ.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణీకులు తమ సమస్యలను 9959226152 నంబర్ కు డయల్ చేసి తగు సూచనలు చేయాలని కోరారు.

# ఘనంగా మధుమేహ నివారణ దినోత్సవం

- కనీస వ్యాయామం పరిమిత భోజనం, ముందస్తు జాగ్రత్తలతో మధుమేహం రాకుండా రక్షణ పొందాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి, నవంబర్ 14 (నిఘా న్యూస్):** నవంబర్ 14న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సవం, ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగాయ పల్లి వద్ద ఉన్న మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్య, జిల్లా సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టిన పిల్లలకు టీకాలు ఎంత అవసరం, వాటిని నిర్లక్ష్యం చేస్తే ఎంతటి అనర్థాలు వస్తాయి అనేది వైద్య కళాశాల విద్యార్థులు చిన్న నాటిక ద్వారా అక్కడ వచ్చిన పిల్లల తల్లులకు వివరించారు. చిన్న పిల్లల ద్వారా కలెక్టర్ కేక్ కట్ చేయించి వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టినప్పటి నుండి సమయానుసారంగా ఇవ్వాల్సిన టీకాలు సకాలంలో ఇప్పించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా మార్చాలని సూచించారు. నవంబర్ 14 న ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం సైతం ఉందని తెలిపారు. దేశంలో రోజురోజుకు మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, మధుమేహం వ్యాధి కలిగిన వారు ప్రపంచంలో భారతదేశం 2వ స్థానంలో ఉందని, భారత దేశంలో తెలంగాణ 3వ స్థానంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రోజూ కొద్దిపాటి వ్యాయామం చేసుకొని పరిమితమైన ఆరోగ్యవంత మైన ఆహారపు అలవాట్లు చేసుకుంటే మధుమేహం వ్యాధిబారిన పడకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. వనపర్తి జిల్లాలో మధుమేహం వ్యాధి నివారకు 30 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికీ మధుమేహ పరీక్షలు ఇంటింటికి వెళ్లి నిర్వహించే కార్యక్రమం కొనసాగుతుందని త్వరలో పూర్తి చేసి మధుమేహం బారిన పడిన వారికి చికిత్సలు ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, రాంచందర్ రావు, పరిమళ, మెడికల్ ఆఫీసర్, వైద్యులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ గత స్థానిక ఎన్నికలపై బిజెపి వర్క్ షాప్



బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్

**వనపర్తి, నవంబర్ 14 (నిఘా న్యూస్):** బిజేపీ వనపర్తి రూరల్ మండల సంస్థాగత, స్థానిక ఎన్నికలపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ హాజరైనారు. రాష్ట్ర పార్టీ లక్ష్యం మేరకు సభ్యత్వ నమోదులో వనపర్తి నియోజకవర్గం ముందంజలో ఉండడం అందులో వనపర్తి రూరల్ మండలం అత్యధిక సభ్యత్వాలు చేయించడం పార్టీ సంస్థాగత బలాన్ని పెంచేందుకు దోహదపడిందని ఇదే ఉత్సాహంతో పోలింగ్ బూత్ కమిటీలు మండల కమిటీలు పూర్తిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలు అమలుకై ఖర్చు పెట్టాల్సిన తెలంగాణ ఖజానాను మహారాష్ట్ర ఝార?ండ్ ఎన్నికల్లో ఖర్చు పెడుతూ రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశాడని, రాష్ట్రంలో ఆరు హామీలు అమలు చేశామని మహారాష్ట్రలో రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మరని మహారాష్ట్రలో బిజెపి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శాశ్వతంగా బీజేపీ ప్రధాని అధికారంలో ఉంటారని హిందువులంతా భారతీయ జనతా పార్టీని భారత దేశ పార్టీగా సొంతం చేసుకోబోతున్నారని తద్వారా హిందువుల సంఘటితంతో బిజెపి చరిత్ర సృష్టించబోతుందని కాంగ్రెస్ కనుమరుగు కానున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మండల సంస్థగత రిటర్నింగ్ అధికారి,మాజీ జడ్పీ చైర్ పర్సన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, అసెంబ్లీ సభ్యత్వ కన్వీనర్ మున్నూరు రవీందర్, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మయూరినాథ్, జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శిలు పోతు శ్రీనివాసులు, వాకిటి సుదర్శన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోలేమోని బాలరాజ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీకాంతరెడ్డి, అంజి, వెంకటేష్ నాయక్, చిన్నయ్య యాదవ్, బీసీ రెడ్డి, మంద సోమన్న, సత్యనారాయణ రావు, వారాల రాఘవేందర్, మహేష్, అంజి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

- మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం
- మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా రెడ్డి




**మేడ్చల్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా గ్రంథాలయ సంస్థ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మేడ్చల్ లో మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక రెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి, సరస్వతి మాతకు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా ప్రారంభించారు.బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ దీపిక రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం నియామకాలను చేపడుతున్నాందున మేడ్చల్ జిల్లా విద్యార్థిని , విద్యార్థులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు పొందాలని సూచించారు. గ్రంథాలయాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ప్రస్తుత గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.జిల్లా కార్యదర్శి సురేష్ బాబు మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడతాయని, ఈ వారోత్సవాలలో వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామని విద్యార్థిని విద్యార్థులు మహిళలు పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొనాలి కోరారు. ఈ కార్యక్రమంలో విద్యారిని, విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు వరంగా సీఎం సహాయ నిధి



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, నవంబర్ 14 (నిఘా న్యూస్):** డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ నియోజక వర్గానికి చెందిన చిలుకానగర్, రామంతపూర్, హబ్సిగూడ, మల్లాపూర్ ఉప్పల్ తదితర డివిజన్లకు చెందిన 55 మంది లబ్ధిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 26 లక్షల 8 వేల 500 రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఎం ఆర్ ఎఫ్ ని అందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఆయన అన్నారు. సీఎంఆర్.ఎఫ్.పథకం పేదలకు వరమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చెక్కులను తొందరగా వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్ గంధం నాగేశ్వర్ రావు మహేష్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా భవన నిర్మాణ పనులు పరిశీలించిన నేతలు

- మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి వరకు కార్యాలయాన్ని సిద్ధం చేయాలి
- బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్



**వనపర్తి, నవంబర్ 14 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో నిర్మాణంలో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నిర్ణయంలో భాగంగా ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీకి సొంత కార్యాలయం ఉండాలని వనపర్తి జిల్లా కేంద్రంలో నాగవరం శివారులో పార్టీ కార్యాలయం నిర్మాణ పనులను మొదలు పెట్టడం జరిగిందని నిర్మాణం 75 శాతం పూర్తి అయ్యిందని డిసెంబర్ 25 న పార్టీ వ్యవస్థాపకులు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ జయంతి సందర్భంగా నూతన జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేసుకునే విధంగా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచనలు ఇవ్వడం జరిగింది. పార్టీ కార్యాలయం పరిశీలనలో జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గారి వెంకటేశ్వర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మయూరినాథ్, జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు అధ్యక్షులు ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**వేములవాడ, నవంబర్ 14 (నిఘా న్యూస్):** బాలల దినోత్సవం సందర్భంగా గురువారం వేములవాడ పట్టణంలోని పాఠశాలలో విద్యార్థులు టీచర్లుగా విశ్డం స్కూల్ ఆఫ్ ఎక్సలైన్స్ లో విద్యార్థులు అందరు బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెబుతూ ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెన్నమనేని చందు, డైరెక్టర్లు అలిపిరి సురేశ్ రెడ్డి, గుగ్గిళ్ల అనిల్ గౌడ్, ఉపాధ్యాయులు టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యంతోనే కుటుంబంలో సంతోషం

### ఘనంగా బాలల దినోత్సవం

### శిశు వైద్య నిపుణులు డా.వివేక్ షేరీకర్




**తాండూరు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** చిన్నారులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబమంతా సంతోషంగా ఉంటారని చిన్నారుల వైద్య నిపుణులు డాక్టర్ వివేక్ షేరీకర్ వెల్లడించారు. నేటి బాలలే రేపటి పౌరులు అవుతారని అన్నారు. తాండూరు పట్టణ కేంద్రంలోని ఓం సాయి చిన్నపిల్లల ఆసుపత్రిలో శిశు వైద్య నిపుణులు డాక్టర్ వివేక్ శేరికర్, వారి సతీమణి అయినా ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ అనూశేరికర్ అధ్వర్యంలో బాలల దినోత్సవం చిన్నారులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. చిన్నారులకు మిఠాయిలు, బహుమతులను, (బెలూన్) గాలి బుడగలు పంపిణీ చేశారు.. దీంతో చిన్నారులు ఆనందంతో తెలియాడారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చిన్నారులకు మిఠాయిలను, బహుమతులను పంపిణీ చేశారు. తద్వారా ఆసుపత్రి ఆవరణ అంతయు పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శిశు వైద్య నిపుణులు డాక్టర్ వివేక్ షేరీకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన చిన్నారులతో కలిసి బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ బాలల దినోత్సవం కార్యక్రమం గత 20 సంవత్సరాల నుండి జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఫీజు సాయం

### హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మేనేజర్ రజినీకాంత్ రెడ్డి



**దేవరకద్ర, నవంబర్ 14 (నిఘా న్యూస్):** మూసాపేట మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన పుట్టమర్రి రజినీకాంత్ రెడ్డి జిల్లా కేంద్రంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సీనియర్ మేనేజర్ గా పనిచేస్తూ తన సొంత గ్రామానికి సహాయం చేయాలని కోరికతో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు బోర్డ్ ఎగ్జాం ఫీజు ఎనిమిది సంవత్సరాలు నుంచి చెల్లిస్తూ అదేవిధంగా ఈ సంవత్సరం బోర్డ్ ఎగ్జామ్స్ ఫీజు డబ్బులు ఎంఈఓ నాగయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులకు వెంకట్ రాములు ఆదర్శ యూత్ సభ్యులు పందెం ప్రతాప్ రెడ్డి యువకులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ స్మారక విద్యా లయంలో నెహ్రూ జయంతి వేడుకలు



**మేడ్చల్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని లక్ష్మమ్మ స్మారక విద్యా నిలయంలో భారతదేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను, బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు సాంస్కృతికపరమైన ఆటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చాచా నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని, చిన్నపిల్లల అంటే నెహ్రూకి అమితమైన ప్రేమ ఉండేదని, ఎర్ర గులాబీని నెహ్రూ ఎక్కువగా ఇష్టపడేవాడని తెలిపారు. చాచా నెహ్రూ పండితునిగా, రచయితగా, చరిత్రకారుడిగా, రాజకీయవేత్తగా, స్వాతంత్ర ఉద్యమ కాలంలో ఉద్యమకారునిగా, గొప్ప మహనీయుడుగా పేరు గాంచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ సిఐ కి జిల్లా ఎస్పీ రివార్డు



**తూప్రాన్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ పరిధి దాతర్ పల్లి అడవి ప్రాంతంలో, శభాష్ పల్లి ఫామ్ హౌస్ లో పేకాటరాయుల స్థావరాలపై మెరుపు దాడి చేసి ఆట కట్టించాడు. అంతేకాకుండా పగడ్బందీ వ్యూహంతో మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి ప్రాంతంలో తూప్రాన్ మున్సిపల్ లో చాకచక్యంగా రెండు గంజాయి కేసులను ఛేదించి నేరస్తులను అదుపులోకి తీసుకున్నా తూప్రాన్ సీఐ రంగ కృష్ణ మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రివార్డు అందుకున్నారు. పోలీస్ శాఖలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకొని సామాజిక సేవలో ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంతరించుకోవడం జరిగింది. నేటి ఆధునిక యుగంలో యువత చెడు మార్గంలో ప్రయాణిస్తుం డడం గమనించిన సీఐ అంతర్రాష్ట్ర ముఠాల వద్ద ఉన్న గాంజాను పెద్ద మొత్తంలో చాకచక్యంగా పట్టుకొన్నారు, దీని దృష్ట్యా ఉన్నత అధికారులు రివార్డు అందజేస్తూ ప్రశంసలు కురిపించారు.

## విద్యార్థులే భావి భారత నిర్మాతలు: ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** విద్యార్థుల సర్వతోముఖా బివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలం దరూ ప్రోత్సహించాలని, అప్పుడే పిల్లలు అన్ని రంగాల్లో ముందడుగులు వేస్తారని మన దేశ భావి భారత నిర్మాతలు విద్యార్థులే అని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సైన్స్ ల్యాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని పిల్లలు బాగా చదువుకొని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ చిల్డ్రన్స్ హోమ్ మీకు భద్రతగా, సురక్షితంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శంకర్ గౌడ్, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ జయమ్మ,రైతు సంఘం నాయకులు స్వరాజ్యం బాబు రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ నెల 17న ఆర్యవైశ్యుల వన భోజనం

### ఎమ్మెల్యేలు ఆహ్వానించిన కమిటీ నిర్వాహకులు



**ఇల్లందు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 17న రొంపేడు రోడ్డు సైదులు మామిడి తోట నందు జరిగే కార్తీకమాసం వనభోజనాల కార్యక్రమాని విజయవంతం చేయాలని ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరావు. అర్వపల్లి రాధాకృష్ణ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు కు. ఆహ్వాన పత్రికను అందజేశామన్నారు. ఈ సందర్భంగా పొద్దుటూరి నాగేశ్వరరావు రాధాకృష్ణ మాట్లాడుతూ కార్తీకమాసంలో ప్రతి ఇల్లు ఓ గుడిగా ప్రతి గుడి ఓ పుణ్యక్షేత్రంగా మారిపోతుందన్నారు. అంతేకాకు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ ఏడాదికి ఒకసారి వన సమరాధనలో సామూహిక వన భోజనాలను ఎంతో గొప్పగా నిర్వహించుకుంటామన్నారు. కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆప్త మిత్రులందరితో సమయం గడిపేందుకు కార్తిక వనభోజనాలు మంచి వేదిక ఆటవిడుపుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్. మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్. శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్ కండె రమేష్. తాటిపల్లి సుబ్బారావు నరేంద్రుల అను వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి యెలుగూరి మధుబాబు గోరంట్ల విజయ్ కుమార్ కటకం బాలకృష్ణ పసుమర్తి వాసు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ



**ధర్మపురి, నవంబర్ 14 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో జవహర్ నెహ్రు జన్మదినోత్సవ సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొలుముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదు వేల రూపాయల విలువైన స్పోర్ట్స్ మెటీరియల్, బహుమతులను గురువారం బాలలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొలుముల దామోదర్ కెనడా నుండి వీడియో కాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు బాలల దినోత్సవాన్ని మరింత ఆనందంగా జరుపుకోవాలనే ఆలోచనతో వారికి సంతోషాన్ని కలిగించేందుకు తమ ఫౌండషన్ తరపున ఆటవస్తువులు అందించామన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు, స్వీట్లు పంపిణీ చేశారు. కొలుముల దామోదర్ ఎన్ఆర్ఐ కు విద్యార్థులు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య,గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి డా.అనిల్ కుమార్, కొలుముల ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు, కార్యదర్శి కిరణ్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ పద్మ,ఫౌండేషన్ సభ్యులు మదన్ మోహన్, సందీప్ రెడ్డి, ఉపాధ్యాయులు శారద, సునీల్, గౌతమ్, అంగన్ వాడి టీచర్ వినోద తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహ వ్యాధి నివారణపై అవగాహన

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్.వెంకటరమణ



**వికారాబాద్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** ఆధునిక యుగంలో ఆహారపు అలవాట్లు మారడంతో పాటు, శారీరక శ్రమ తగ్గడంతో ప్రజలు మధుమేహ వ్యాధికి గురి అవుతున్నారని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు. కావున ప్రజలు మధుమేహ వ్యాధికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అనుసరించి జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లా పరిధిలోని రామయ్య గూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ పర్యటించి ప్రపంచ మధుమేహ దినోత్సవంను పురస్కరించుకొని, మధుమేహ వ్యాధికి గురికాకుండా తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను అనుసరించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు మధుమేహ వ్యాధికి గురికాకుండా, ఆరోగ్యంగా ఉండడానికి పాటించవలసిన జీవనశైలిని వివరంగా అర్థమయ్యే రీతిలో ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవశ్యకత ఉందని డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ బుచ్చిబాబు, వైద్యాధికారి డాక్టర్ నిఖిల్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుల గణన సర్వేను విజయవంతం చేయాలి

### కౌన్సిలర్ కొడే మహేష్



**మేడ్చల్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తునటువంటి సమగ్ర కుల గణన మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో జరుగుతున్న సమగ్ర కుల గణన సర్వేలో మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్నటువంటి బిఎల్ఓ, ఎన్యుమేటర్ వివిధ విషయాలు అడిగి తెలిసుకొని వారికి ఎలాంటి సహయ సహకారాలు కావాలన్న తాము చేస్తామని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలోని వివిధ కుల సమూహాల మధ్య సంపద, అధికార పంపిణీలో అసమానతలు మరియు అసమతుల్యతలను బహిర్గతం చేయడంలో కుల జన గణన ప్రాముఖ్యత ఉందన్నారు. బీసీ, వివిధ కులాలకు చెందిన ప్రతి కుటుంబం సామాజిక స్థితి, ఆదాయ, సంపద, విద్య, ఉపాది, గృహనిర్మాణం, భూ యాజమాన్యం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి వివిధ అంశాలను మదింపు చేయడం ఈ సమగ్ర సర్వే లక్ష్యమన్నారు. వివిధ కమ్యూనిటీల మధ్య అవకాశాల లభ్యతలో అసమానతలను ఖచ్చితంగా గుర్తించడం, సాక్ష్యాధారిత విధానం, సంక్షేమ చర్యలకు పునాదిని సృష్టించడం దీని లక్ష్యమన్నారు.

# జడ్పీ పాఠశాలలో ఇంగ్లీషు ల్యాబ్ ప్రారంభం



### సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డి

**సిద్దిపేట, నవంబర్ 14 (నిఘా న్యూస్):** జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నతమైన స్థానానికి వెళ్లడానికి కష్టపడి చదవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికీ సమగ్రమైన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అంతకుముందు పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు ఎం కిరణ్మయి బహూకరించిన ఆంగ్ల పుస్తకాలు, ఆంగ్ల విషయానికి సంబంధించిన పరికరాలతో కూడిన ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ కాంపిటీషన్లో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## టీవీఎస్ షోరూం ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఇల్లందు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం కరెంట్ ఆఫీస్ ఖమ్మం రోడ్ ఉపేందర్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఎదురుగా లాకావత్ వినోద్ కుమార్ చే ఏర్పాటు చేసిన వజ్ర టీవీఎస్ షోరూం ను ప్రారంభించిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా టీవీఎస్ షోరూం ప్రారంభించడం జరిగిందని పలు రకాల టీవీఎస్ టూవీలర్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిట్టిబాబు ధనుంజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల రాము తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేటలో ఘనంగా బాలల దినోత్సవం

### ఉత్సవాలకు హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేసిన కలెక్టర్



**నారాయణపేట, నవంబర్ 14 (నిఘా న్యూస్):** జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు. బాలలు రేపటి భావి భారత పౌరులుగా ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో వివిధ రంగాలలో స్థిర పడాలని అన్నారు. బాలల హక్కుల పట్ల అవగాహన ఉండాలని పిల్లల సంక్షేమంకు బాలల హక్కుల కమిషన్,జువైనల్ సంక్షేమ బోర్డు, మహిళా శిశు సంక్షేమ శాఖలు పని చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 8 నుండి 14 వరకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన బాలలకు బహుమతులు అందజేశారు.

## మామిడి రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

### మామిడి సీజన్ లో వచ్చే రైతులకు వసతులు

### మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** మామిడి సీజన్లో మార్కెట్ కి వచ్చే ప్రతి రైతుకి కనీస వసతులు కల్పించి సమస్యలు లేకుండా చూస్తామని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. బాటసింగారం పండ్ల మార్కెట్ కి గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మామిడి రైతులు సీజన్ లో వారు ఎదుర్కొనే సమస్యలను చైర్మన్ కి తెలిపారు. రైతుల సమస్యలను పాలకవర్గం, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చినట్టు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు



ఉప్పల్ నవంబర్ 14 (నిఘా న్యూస్): ఉప్పల్ మినీ శిల్పరామంలో బాలల దినోత్సవము పురస్కరించుకొని ఏంపీతేత్రే లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది, కుమారి కాసుల ఐశ్వర్య, కుమారి మౌనిక శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. కాసుల ఐశ్వర్య శిష్య బృందం పుష్పాంజలి, నారాయణతే ,మహా గణపతిమ్ శ్రీరామ చంద్ర మూషిక వాహన జతిస్వరం, మొదలైన అంశాలను ఇందు, శ్రీయ, నిత్యా, వర్షిత, నాగ గీతికా, అధ్య, అనన్య, మొదలైన వారు ప్రదర్శించారు. నటరాజ డాన్స్ అకాడమీ కుమారి మౌనిక నర్సింగ రావు శిష్య బృందం నమశ్శివాయతే, అయిగిరినందిని, సతులారా చూడరేయ్, శ్రీ కృష్ణ కారణామృతం, జగదానంద కారక మొదలైన అంశాలను ప్రదర్శించారు. పాల్గొన కళాకారులూ వాణి విన్యా, హర్షిత, హర్షిని, సుకృతి, సంవిక, అద్వైతిక, నక్షత్ర మహిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# కార్యకర్తలకు కుటుంబ సభ్యుల్లా చూసుకుంటాను




### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

**ప్రొద్దుటూరు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సంరక్షించేందుకు ఎంత వరకైనాపోరాటం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక రాస్తాహొటల్లో గురువారం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచమల్లు మాట్లాడుతూ గత ఎన్నికల్లో చెప్పినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించలేదని, ప్రశ్నిస్తే అన్యాయంగా, అక్రమంగా కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారన్నారు. చివరికి క్షమాపణలు కూడా చెప్పించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. మునుపెన్నడూ రాష్ట్రంలో ఏ పార్టీ, ఏ నాయకుడు ఈ విధంగా చేయలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా ఇంత వరకు చెప్పినవి చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. విజయవాడ వరదలపై దుష్ప్రచారం, తిరుమల లడ్డు,మదనపల్లిలో పత్రాలు కాల్చారని, షర్మిల, జగన్ కు ఆస్తి వివాదం ఇలా ఏదో ఒక వివాదాన్ని రేపుతున్నారన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని తెలిపారు. నిరుద్యోగులు తమకు నిరుద్యోగ భృతి రాలేదని, తల్లిదండ్రులు తమకు అమ్మ ఒడి రాలేదని అడిగినా కేసులు పెట్టే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అక్రమంగా కార్యకర్తలపై కేసులు పెడితే రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలకంటే ముందుగా తాను స్పందిస్తానని తెలిపారు. పోలీసులు లాఠీలకు తన వీపు అడ్డు పెడతానన్నారు. ఏ విత్తనం వేస్తే అదే ఫలాలు వస్తాయన్న .విషయాన్ని నాయకులు, అధికారులు గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. మళ్లీ జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇదే పరిస్థితి పునరావృతం అవుతుందన్నారు. ప్రజాసేవ చేయడానికి అధికారం అవసరమని, కార్యకర్తలను సంరక్షించేందుకు ధైర్యం,త్యాగం, ప్రేమ కావాలని అన్నారు. 24 గంటలు, 365 రోజులు కార్యకర్తల కోసం పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఆప్కాబ్ మాజీ చైర్పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు టంగుటూరు మారుతిప్రసాద్, వైఎస్సార్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ ఎం.ప్రభాకర్రెడ్డి, వైఎస్సార్సీపీ ప్రొద్దుటూరు, రాజుపాళెం మండల కన్వీనర్లు మార్తల ఓబుళరెడ్డి, గుద్దేటి రాజారాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



**మొవ్వ, నవంబర్ 14 (నిఘా న్యూస్):** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తూము పూర్ణచంద్రరావుచే జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం అయినది. తదుపరి అంగన్వాడి బాల బాలికలు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండవ కోటేశ్వరరావు, తాతినేని పూర్ణచంద్రరావు, బ్రహ్మేశ్వరరావు, అంగన్వాడి కార్యకర్తలు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగిందని మొవ్వ గ్రంథాలయ అధికారి టి.కృష్ణకుమారి తెలిపారు.

## మల్కాజ్గిరి లో సర్వేను సమీక్షించిన జెడ్ సి.రవి కిరణ్




**మల్కాజిగిరి, నవంబర్ 14 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను రాష్ట్రంలో నిర్వహిస్తున్నది. అందులో బాగంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని గురువారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ఎన్ రవి కిరణ్ సమీక్షించారు. సర్వే జరుగుతున్న ఏరియాలో పర్యటించి పరిశీలించారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వే పత్రాలను పరిశీలించారు. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం విజయవంతం చేయాలని పూర్తిస్థాయిలో సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన పలు సూచనలు సలహాలు చేశారు. సమగ్ర కుటుంబ సర్వే కోసం ఇళ్ల వద్దకు వచ్చే సర్వే సిబ్బందికి ప్రజలు కుటుంబ వివరాలు చెప్పవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## సోమశేఖర్ కు అవార్డు అందజేసిన లక్ష్మణ ప్రసాద్



**రామసముద్రం, నవంబర్ 14 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం లో నెలకొల్పిన హరిత డిసెబుల్ చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ సోమశేఖర్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సోమశేఖర్ కు అన్నమయ్య జిల్లా రాయచోటి టిడిపి అధ్యక్షులు లక్ష్మణ ప్రసాద్ చేతులు మీదుగా ప్రశంసాపత్రం మెమంటో ఇవ్వడం జరిగింది. ట్రస్ట్ సభ్యులకు ప్రశంసాపత్రాలు అందుకున్న ట్రస్ట్ సభ్యులు ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు అందుకున్న వారు హరిత డిసేబుల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సోమశేఖర్ ట్రెజరర్ హరిత,సెక్రటరీ గణేష్,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ప్రభు కిరణ్, ఎగ్జిక్యూటివ్ బాబాజాన్ ,ఎగ్జిక్యూటివ్ వెంకటేష్ ఎగ్జిక్యూటివ్ మంజునాథ్ అన్నమయ్య డిస్టిక్ రాయచోటిలో సోమరాజు ఫౌండేషన్ తరపున అవార్డులు ప్రధానం చేశారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



**తిరుపతి, నవంబర్ 14 (నిఘా న్యూస్):** క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం చిన్నపాండూర్ మండలం మద్దేరిమిట్ట గ్రామంలో జరిగింది.ఈ కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాది పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోని,ముందు జాగ్రత్త చర్యలు పాటించడం ద్వారా క్యాన్సర్ వ్యాధి నివారించవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నమోదవుతున్న మరణాలలో క్యాన్సర్ బారిన పడి 5 వ వంతు మరణాలు క్యాన్సర్ ద్వారా సంభవిస్తున్నా యని, వీటిలో వివిధ రకాల క్యాన్సర్ వ్యాదులతో మరణిస్తుస్తున్నారని, ముఖ్యంగా రొమ్ము, నోటి, సర్వైకల్ క్యాన్సర్ లను ముందుగా స్క్రీనింగ్ చేసి అరికట్టవచ్చని తెలిపారు. కొంతమంది క్యాన్సర్ కారక లక్షణాలు ఉన్నప్పటికీ అవగాహన లేక సరైన సమయానికి చికిత్స అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు క్యాన్సర్ వ్యాధి నివారణ మార్గాల పై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. వైద్య సిబ్బంది అందరూ ఈ రోజు ను నుంచి ఇంటింటికి వెళ్లి పై తెలిపిన మూడు రకాల క్యాన్సర్లకు సంబంధించి స్క్రీనింగ్ తో పాటు బి.పి మరియు దయాబెటిస్ లను కూడా స్క్రీనింగ్ చేయాడం జరుగుతుంది అని చెప్పారు.18 పైబడిన ప్రతి మగా ఆడవారికి ఓరల్ క్యాన్సర్, 18 పైబడిన ఆడవారికి బ్రెస్ట్ క్యాన్సర్, 30 పైబడిన ఆడవారికి సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలు కల వారిని ముందుగానే గుర్తించి వాళ్ళని మెడికల్ ఆఫీసర్ దగ్గరికి అలాగే ఎఫ్ డి పీ కి వచ్చినప్పుడు డాక్టర్ దగ్గర చూపించి తగు పరీక్షలు, ఇంకా ఏవైనా అవసరమైనటువంటి పరీక్షలు చేయించి అలాగే స్క్రీనింగ్ ఫర్ హెచ్ఐవి, హెచ్బీఎస్ ఏజీ, వీటిని కూడా పరీక్ష చేయించి వాళ్లకు జబ్బు లక్షణాలు గనక ఉంటే వాళ్లని డైరెక్ట్ గా రుయాలోని క్యాన్సర్ హాస్పిటల్కు పంపిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ శ్రీహరి,ఆర్ డి ఓ కిరణ్మయి అదనపు జిల్లా వైద్య శాఖది కారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఎన్ సి డి వైద్యురాలు పద్మావతి,గ్రామ సర్పంచ్ హరి,జడ్పీటీసీ,ఎంపీటీసీ లు వైద్య రాలు డాక్టర్ అనిత మాస్ మీడియా అధికారి బాబు నెహ్రూరెడ్డి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



**జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ -16 సంబంధించి ఎలక్ట్రోల్ రూల్స్ పై డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ఏ.మారుతి దివాకర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఈఆర్ఓ బి.రవీందర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.**

*-అంబర్ పేట, నవంబర్ 14 (నిఘా న్యూస్):*

# నాదర్గుల్ రహదారి సమస్యను పరిష్కరించండి



### మాజీ ఎంపీటీసీ ఏనుగు రామిరెడ్డి

**బాలాపూర్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామం బస్టాండ్ నుండి గ్రీన్ హోమ్స్ కాలనీ ఆర్చ్ వరకు అస్తవ్యస్తంగా మారిన రోడ్డు సమస్యను త్వరగా పరిష్కరించాలని నాదర్గుల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు ఏనుగు రాంరెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతికి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలకే కాకుండా, రోజు ఔటర్ రింగ్ రోడ్డు వైపు వెళ్లే ఈ ప్రధాన రహదారి సమస్యతో అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్వాయ్ లక్ష్మణ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ పెత్తుల పుల్లారెడ్డి, బ్యాంక్ డైరెక్టర్లు తోట ప్రతాపరెడ్డి, తిరుపతి గిరి ముదిరాజ్, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, జెనిగే శ్రీశైలం యాదవ్, యాతం శ్రీధర్ యాదవ్, తోట యాదిరెడ్డి, ఎం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ పాఠశాలలో బాలల దినోత్సవం




### ప్రతి విద్యార్థి దేశం గర్వించేలా ఎదిగాలి: బన్నాల

చిలుకా నగర్ నవంబర్ 14 (నిఘా న్యూస్): చిల్కానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో రిజిస్ హెరిటేజ్ స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన బాలల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ బన్నాల గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనాటి బాలలే రేపటి భావిభారత పౌరులని పిల్లలకు ఉపాధ్యాయులు చిన్న వయసు నుండే సమాజం పట్ల అవగాహన కల్పించాలని సోషల్ రెస్పాన్సిబిలిటీ టువార్డ్స్ అవర్ సొసైటీ అంశాలపై అవగాహన కల్పించాలని పిల్లలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటపాటలు అన్నిట్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ స్కూల్ యాజమాన్యం అమల్, ఉపాధ్యాయులు, పిల్లలు పేరెంట్స్ పాల్గొన్నారు.

# గాంధీ సరస్వతి అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ



### జిల్లా పరిషత్ పాఠశాలలో పండగ వాతావరణం

**అశ్వారావుపేట, నవంబర్ 14 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం కొత్త మామిళ్ళవారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ,సరస్వతి,అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేశారు.బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి నివాళి అర్పించి, సరస్వతీ దేవి, గాంధీ, బాబా సాహెబ్ ,అంబేద్కర్ విగ్రహల ఆవిష్కరణకు ముఖ్య అతిథిలుగా ఎమ్ఈఓ ప్రసాదరావు, జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్, ఎచ్ఎమ్ నరసింహారావు విగ్రహ దాతలు మైదుకూరు మనోహర్, చిందిరాల నాగేంద్ర రావు కూరపాటి నరేష్ గ్రామస్థులతో కలిసి విగ్రహాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో నంద్రు రమేష్,సూరినేని ఫణింద్ర కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లిటిల్ బర్డ్స్ లో బాలల దినోత్సవ వేడుకలు



**అశ్వారావుపేట, నవంబర్ 14 (నిఘా న్యూస్):** భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట మండలం, వినాయకపురం లిటిల్ బర్డ్స్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ధనరాజు ఆధ్వర్యంలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముద్దులొలికే చిన్నారులు వివిధ వేషధారణల్లో వచ్చి విద్యార్థులు దేశభక్తి గీతాలు, ఆటపాటలతో అలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండటం ఆవశ్యకమన్నారు. వారే రేపటి నవతరంగా ఎదిగి దేశాన్ని ముందుకు తీసుకెళ్తారని గుర్తుచేశారు. ప్రతి చిన్నారి కల సాకారం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. వేంకట లక్ష్మి, నాగలక్ష్మి, సాయి లక్ష్మి, తనియ, బట్టు, ప్రియాంక, మౌనిక, స్వప్న, రాములమ్మ, శిరీష, జానకి, లత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అగస్త్యేశ్వర దేవస్థానంలో జ్వాలా తోరణం

**ప్రొద్దుటూరు, నవంబర్ 14 (నిఘా న్యూస్):** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం నిర్వహిస్తున్నామని ఆలయ ఈ.ఓ.కే రామ చంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత నానావిధ సుగంధ ద్రవ్య మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు, చండీ హోమం, సామూహిక కేదార నోములు, సాయంత్రం జ్వాలాతోరణ కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. కావున భక్తాదులు వచ్చి స్వామి అమ్మవార్లని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## టిడిపి విస్తరణనే లక్ష్యంగా సభ్యత్వం స్వీకరించాలి

### డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**మధిర, నవంబర్ 14 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ హయాంలోనే అన్ని వర్గాలకు అభివృద్ధి జరిగిందని ఖమ్మం పార్లమెంట్ జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. గురువారం మధిర పట్టణంలో పార్టీ శ్రేణులతో కలిసి 70 మంది వద్ద నుంచి సభ్యత్వాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా సభ్యత సేకరణ, పునరుద్ధరణ వేగవంతంగా జరుగుతుందని గ్రామాలకు మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ విస్తరణనే లక్ష్యంగా సభ్యత్వాన్ని స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, చెరుకూరి కృష్ణారావు, గద్దల ప్రకాష్ రావు, గట్టి గుండె జయరాజు, చేకూరి రవి, యువ నాయకులు ఎలమంచిలి శివ, అనుమోలు సతీష్, వాసిరెడ్డి ఈశ్వరరావు, మేడ వెంకటేశ్వరరావు, జమ్ముల కోటేశ్వరరావు, చట్టు వెంకటేశ్వర్లు, గద్దల సుందర్ రావు,గద్దల ఆనందరావు, బీ.రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఆర్ రెసిడెన్సిలో బాలల దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, నవంబర్ 14 (నిఘా న్యూస్):** హైదర్ నగర్ డివిజన్ లోగల శ్రీనివాస నగర్ లోని బి.ఎం.ఆర్ రెసిడెన్సిలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నవంబర్ 14వ తేది ప్రాముఖ్యతను పిల్లలకి తెలియచేయడం జరిగింది. ప్రతి సంవత్సరం, నవంబర్ 14వ తేదిన భారత దేశంలో బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. గురువారం భారతదేశం మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని సూచిస్తుందని బాలల సంక్షేమం హక్కుల కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటుందని వివరించారు. దేశ భవిష్యత్తుగా పిల్లల ప్రాముఖ్యతను హైలైట్ చేయడం, పిల్లల విద్య, ఆరోగ్యం, వారి హక్కులపై శ్రద్ధ చూపడం ఈ రోజు లక్ష్యం అని తెలియచేశారు. ఈ సందర్భంగా పిల్లలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించగా చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. అనంతరం గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు అందజేయడం జరిగింది.

# ములవాడ ఆలయ అభివృద్ధిపై మంత్రి సమీక్ష

- ఆలయ మాస్టర్ ప్లాన్ పై ఉన్నతాధికారులతో చర్చలు
- మరిన్ని నిధుల కోసం ముఖ్యమంత్రిని కోరుదాం
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**వేములవాడ, నవంబర్ 14 (నిఘా న్యూస్):** వేములవాడ ఆలయాన్ని భవిష్యత్తు తరాల కోసం పరిరక్షించి అభివృద్ధి చేసే ప్రయత్నంలో, మంత్రి హైదరాబాద్ లోని సచివాలయంలో కొండా సురేఖ నేతృత్వంలో గురువారం విస్తృత సమీక్షా సమావేశం జరిగింది. సమీక్షా సమావేశంలో బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు. రాబోయే 100సంవత్సరాల పాటు ఆలయ సముదాయాన్ని దాని పవిత్రత నిర్మాణాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో పునరుద్ధరణ ప్రాముఖ్యతను మంత్రి కొండా సురేఖ నొక్కిచెప్పారు. సాంప్రదాయ ఆగమ శాస్త్రాల అభివృద్ధికి మరియు కట్టుబడి ఉండటానికి మధ్య సమతుల్యతను సాధించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. వివిధ మౌలిక సదుపాయాల మెరుగుదలలపై దృష్టి సారించి వివరణాత్మక మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సులభతరమైన ట్రాఫిక్ ప్రవాహాన్ని మరియు భక్తులకు మెరుగైన అనుభవాన్ని అందించడానికి ద్విచక్ర వాహనాలు మరియు నాలుగు చక్రాల వాహనాల కోసం పార్కింగ్ ప్రాంతాలను వేరు చేయడం కోసం ప్రధాన చర్యలు తీసుకుని ఆలయ అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యం యొక్క విలువను గుర్తించిన మంత్రి సురేఖ, కార్పొరేట్ సామాజిక బాధ్యత సీ ఎస్ ఆర్ కార్యక్రమాలు, దాతృత్వ వ్యక్తుల నుండి విరాళాల ద్వారా నిధుల అవకాశాలను అన్వేషించాలని సూచించారు. సమగ్ర అభివృద్ధి ప్రాజెక్టుకు మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అదనపు నిధుల కోసం అభ్యర్థించాలని ఆమె యోచిస్తున్నట్లు సూచించారు.

ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేందుకు, భక్తులకు ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించేందుకు, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, భక్తి సంగీతాన్ని క్రమం తప్పకుండా ప్లే చేయాలని మంత్రి ప్రతిపాదించారు. సందర్శకులకు అంతరాయాలను తగ్గించడానికి జరుగుతున్న ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలను జాగ్రత్తగా ప్లాన్ చేయాలని ఆమె పట్టుబట్టారు. వేద పాఠశాల స్థాపన, బిల్వ వనాన్ని విస్తరించాలని, ఈ రెండింటినీ ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన నేపథ్యంలో నిర్మించాలని మంత్రి సురేఖ పిలుపు నిచ్చారు. అదనంగా, పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా కొత్త ధర్మగుండం (పవిత్ర స్నానఘట్టం) కోసం ప్లాన్ చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదంతో విమాన గోపురానికి బంగారు తాపడం కోసం 16కిలోల బంగారం, 6కోట్ల నిధులతో కూడిన మహత్తర కార్యక్రమం త్వరలో చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఉన్న వెండి నిల్వలను స్థానిక దేవతల విగ్రహాల తయారీకి, ఆలయ ఆధ్యాత్మిక సమర్పణలను పెంచేందుకు వినియోగించేందుకు కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సమావేశంలో భూసేకరణ, సమగ్ర ప్రాజెక్టు ప్లానింగ్‌పై ఎండోమెంట్ అధికారుల నుంచి సమగ్ర నివేదికను మంత్రి కోరారు. ఈ సెషన్‌లో వేములవాడ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష, ఆలయంలో మౌలిక సదుపాయాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ ప్రతిపాదిత అభివృద్ధి జరిగేలా ఉంది. ఎండోమెంట్ కమిషనర్ హనుమంతు, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు ఎండోమెంట్ కమిషనర్లు కృష్ణవేణి, జ్యోతి, వేములవాడ ఆలయ ఈఓ వినోద్, కంచి కామకోటి పీఠం సలహాదారు గోవింద హరి, స్థపతి ఎన్ నాయగన్, ప్రధాన అర్చకుడు ఉమేష్, ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి తదితరులు ఉన్నారు. తీర్థయాత్ర అనుభవాన్ని సుసంపన్నం చేసేందుకు అవసరమైన ఆధునీకరణను చేపడుతూనే వేములవాడ ఆలయ ఆధ్యాత్మిక పవిత్రతను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పున రుద్ఘాటించారు.

## హైదరాబాద్ కలెక్టరేట్ ముందు ఎన్జీవోల నిరసన

**ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలి**



**హైదరాబాద్, నవంబర్ 14(నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ హైదరాబాద్ జిల్లా శాఖ టిజిఈజెఏసి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్‌పై,జిల్లా అధికారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ టిజిఈజేఏసీ హైదరాబాద్ జిల్లా శాఖ తరపున గురువారం హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ దాడి ప్రజాస్వామిక విలువలకు చేటని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రజా సేవకుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం ద్వారా దాడులు చేసిన వారిని కఠినంగా కఠినంగా శిక్షలు విధించాలి. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎమ్ హుస్సేనీ ముజీబ్, టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, వంగ రవీందర్ రెడ్డి, గౌతమ్, బి.శ్యాం, మధుసూదన్ రెడ్డి, గోల్కొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమం లో టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్ విక్రమ్ కుమార్, ఏమే ఖాదర్, జి. ఆశన్న, కే ఆర్ రాజ్ కుమార్, కే శ్రీకాంత్, హరికృష్ణ పంతులు, డాక్టర్ కే.విద్యాసాగర్, వెంకటరమణారెడ్డి, డాక్టర్ ఎన్ సురేందర్, కురాడి శీను ఏంజులా రెడ్డి, ఉమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లగిచర్ల రైతులది ధర్మాగ్రహం

- ఫార్మా కోసం పచ్చటి పొలాలు నాశనం చేయడం తగదు
- రైతులను బేషరతుగా విడుదల చేయాలి
- విసికె, ప్రజాసంఘాల డిమాండ్




**హన్మకొండ, నవంబర్ 14 (నిఘా న్యూస్):** కొడంగల్ నియోజకవర్గం లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలని విసికె రాష్ట్ర అధ్యక్షులు డా.జిలుకర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల కోసం పచ్చటి పొలాలను నాశనం చేయడానికి ఒప్పుకోమని హకీంపేట పోలేపల్లి, లగచర్ల రైతులు గత ఆర్నెళ్లుగా పోరాడుతున్నా ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం వల్లనే జిల్లా కలెక్టర్, ఇతర అధికార యంత్రాంగం మీద ప్రజలు కన్నెర్ర చేశారని ఆయన అన్నాడు. రైతుల పోరాటాన్ని అణచివేయడానికి బిఆర్ఎస్ నాయకుల మీదికి చర్చను మళ్లిస్తుందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతుంటే, రేవంత్ రెడ్డి అందుకు విరుద్ధంగా పని చేస్తున్నాడని అన్నారు. దళిత, గిరిజనులు, బిసిల భూములు లాక్కోవడం సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించాడు. గద్దర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు కోంద్ర నర్సింగరావు మాట్లాడుతూ పటాన్‌చెరు, మేడ్చల్, కుత్బుల్లాపూర్ లాంటి చోట ఇప్పటికే ఫార్మా కంపెనీల వల్ల కాలుష్యం పెరిగి ప్రజల ప్రాణాలు పోతున్నాయని, ఇప్పుడు లగచర్లలో ఫార్మా కంపెనీలు పెట్టి ఎంతమందిని చంపుతారని ప్రశ్నించాడు. ఫారా కంపెనీల ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని భారత్ బచావో నాయకులు వెంగళ్ రెడ్డి డిమాండ్ చేశారు.

రైతులది ధర్మాగ్రహమని ఆయన అన్నారు. లగచర్ల రైతుల పోరాటం మహత్తరమైనదని డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. తెలంగాణ రైతాంగం లగచర్ల పోరాటంతో స్ఫూర్తి పొందింది అని ఆయన అన్నారు. మాజీ కార్పోరేటర్ జోరిక రమేష్ మాట్లాడుతూ రైతుల అరెస్టును ఖండించారు. అభివృద్ధి పేరుతో రైతులను భూమికి దూరం చేయొద్దని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో విసికె వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరిపల్లి ఆనంద్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కన్నాల రవి, గద్దర్ విగ్రహ కమిటీ నాయకులు ఎబ్బెనైజర్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ లీడర్ 2024 అవార్డు

**కార్పొరేటర్ పసునూరి భిక్షపతి చారికి అందజేత**

**బాలాపూర్, నవంబర్ 14 (నిఘా న్యూస్):** శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 416జయంతి సందర్భంగా ఢిల్లీ తెలంగాణ భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన విశ్వకర్మ లీడర్స్ 2024 అవార్డ్స్ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతి చారి ఆయన విశ్వకర్మ లీడర్ 2024 అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఈ అవార్డు ఎంపికచేసిన, సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేటర్ గా తన డివిజన్ ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటూనే, విశ్వ బ్రాహ్మణులు, విశ్వకర్మీయులకు తన శక్తిమేరకు సేవకు అందుస్తున్నానని తెలిపారు. ఈ అవార్డు ఎంపీలు ఈటెల రాజేందర్, మల్లు రవి, జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారీ, ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, సీనియర్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి చేతులమీదుగా అందుకోవడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు.

## ఘనంగా మత్స్యగిరి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**స్వామి వారికి శ్రీ సుదర్శన నరసింహ ఇష్టి కార్యక్రమం నిర్వహణ**



**వలిగొండ, నవంబర్ 14(నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో గురువారం ద్వారతోరణ ధ్వజకుంభ ఆరాధన, మూర్తి కుంబారాధన, చతుస్థానార్చన, నిత్యా హోమాలు, శ్రీ సుదర్శన నారసింహ ఇష్టి పూర్ణాహతి, బలిహరణం, నివేదన, తీర్థప్రసాద గోష్ఠి, కార్యక్రమం నిర్వహించారు. ఆలయకార్య నిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ధర్మకర్తలు, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిబంధనలకు నీళ్లు ప్రజలకు రోగాలు

- కల్తీ వాటర్ బాటిళ్లు తయారు చేస్తున్న ప్లాంట్ పై పోలీసుల దాడి
- వాటర్ బాటిళ్లు స్వాధీనం ప్లాంట్ సీజ్

**అంబర్‌పేట్, నవంబర్ 14(నిఘా న్యూస్):** నిబంధనలకు విరుద్ధంగా వివిధ పేర్లతో కల్తీ మినరల్ వాటర్ ను తయారు చేసి బాటిళ్లలో విక్రయిస్తున్న కాచిగూడ నింబోలి అడ్డలోని ఓ ప్లాంట్ పై జీహెచ్ఎంసీ సర్కిల్-16 ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న కొన్ని కల్తీ వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని ప్లాంట్ ను సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి. షేక్ ఉమర్ అనే వ్యక్తి కాచిగూడ నింబోలి అడ్డాలో గుట్టు చప్పుడు కాకుండా బిస్లరీ, నేచర్ ప్యూర్, కెన్లీల పేర్లతో మూడు కంపెనీలను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నాడు. మార్కెట్లో పేరొందిన బిస్లేరీని కంపెనీని పోలే విధంగా ఆల్ఫాబెటికల్లో కొద్దిగా తేడా ఉండేలా బాటిళ్లను రూపొందించి అందులో టోటల్ డిసాల్ట్ సాలిడ్స్ తక్కువగా ఉండే నీటిని నింపుతున్నాడు. మిగతా రెండు కంపెనీలు కూడా అలాగే చేస్తున్నాడు. ఈ విధంగా




తయారు చేసిన కల్తీ వాటర్ ను హైదరాబాద్ నగరంలోని బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్లు, ఓపెన్ బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు సరఫరా చేస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, సిబ్బందితో




కలిసి గురువారం వాటర్ ప్లాంట్ పై దాడి చేసి నీటిని పరీక్షించారు. ఈ సందర్భంగా ప్లాంట్ లో ఉన్న కల్తీ వాటర్ బాటిల్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కల్తీ వాటర్ లో 75 కు మించి టోటల్ డిసాల్ట్ సాలిడ్స్ (టీడీఎస్) ఉండాల్సింది పోయి కేవలం 18 టీడీఎస్ మాత్రమే ఉందని అధికారులు తెలిపారు. దీంతో అధికారులు ఆ ప్లాంట్ కు తాళం వేసి సీజ్ చేశారు.

# కుళ్ళిన చికెన్‌తో.. పసందైన వంటకాలు




- లొట్టలేసుకుంటూ తింటున్న మందుబాబులు,ఆహార ప్రియులు
- ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, జనతా బార్లకు కుళ్ళిన మాంసం సరఫరా
- తక్కువ ధరకు కుళ్ళిన చికెన్ లభిస్తుందడంతో కొనుగోలు
- ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం
- పట్టించుకోని జిహెచ్ఎంసి అంబర్ పేట ఫుడ్ సేఫ్టీ అధికారులు

**అంబర్‌పేట, నవంబర్ 14(నిఘా న్యూస్):** చికెన్ తయారు చేసిన ఆహార పదార్థాలను ఇష్టపడని వారు ఉండరు. నాణ్యమైన చికెన్ తో తయారు చేసిన ఆహార పదార్థాలను మాంస ప్రియులు ఎంతో ఇష్టంగా తింటారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో చికెన్ ధర 200 నుంచి 250రూపాయల వరకు పలుకుతుంది. లాభార్జనే ధ్యేయంగా పెట్టుకున్న కొంతమంది జనతా బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యానీ హోటళ్ల యజమానులు అంత ధర పెట్టి చికెన్ కొని ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించడానికి ఆసక్తి చూపడంలేదు. దీంతో సదరు యజమానులు నగరశివార్లలోని పౌల్ట్రీ ఫామ్‌లలో రోగాలతో చనిపోయిన కోళ్ళను గుట్టుచప్పుడు కాకుండా తీసుకుని వచ్చి వాటి మాంసంతో ఆహార పదార్థాలను తయారుచేసి కస్టమర్లకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అదేవిధంగా కొంతమంది చికెన్ సెంటర్ లా నిర్వాహకులు సైతం చనిపోయిన కోళ్ల మాసాన్ని జనతా బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యానీ హోటళ్ల, పర్మిట్ రూముల యజమాన్యాలకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. చికెన్ సెంటర్ ల నిర్వాహకులు కుళ్ళిన చికెన్ కు కెమికల్స్ కలిపి సదరు యాజమాన్యాలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ విధంగా కొనుగోలు చేసిన చనిపోయిన కోళ్ల మాంసం, కుళ్ళిన మాంసంతో జనతా బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యానీ హోటళ్లలో ఆహార పదార్థాలను తయారుచేసి కస్టమర్లకు విక్రయిస్తున్నారు. వివిధ రకాల రంగులు వేసి వేడి వేడిగా చికెన్ ఐటంలు సరఫరా చేస్తుండంతో కస్టమర్లకు ఏ మాత్రం అనుమానం రావడం లేదు.

అయితే సదరు చికెన్ సెంటర్‌ల నిర్వాహకులు చనిపోయిన కోడి మాంసాన్ని, కెమికల్ కలిపిన కుళ్లిపోయిన మాసాన్ని వంద రూపాయలకు కిలో చొప్పున విక్రయిస్తుండడంతో ధర తక్కువ ఉండటంతో జనతా బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యానీ హోటళ్ల యజమానులు ఆ మాంసంతో ఆహారపదార్థాలను తయారు చేసి కస్టమర్లకు విక్రయిస్తున్నారు. కుళ్ళిన కోడి మాంసంతో ఆహార పదార్థాలు తయారు చేసినట్లు తెలియని కస్టమర్లు వాటిని కొనుగోలు చేసి లొట్టలేసుకుంటూ తింటున్నారు. అలాగే బార్లలో మద్యం మత్తులో ఉన్న మందుబాబులకు ఈ ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నారు. ఈ విధంగా రోగాలతో చనిపోయిన కోళ్లు కుళ్ళిన మాంసంతో తయారు చేసిన ఆహారపదార్థాలను తింటూ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇటీవల బేగంపేట ప్రకాష్ నగర్ లోని బాలయ్య చికెన్ సెంటర్ పై జిహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించగా ఇక్కడ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు, జనతా బార్లకు సరఫరా చేయడానికి రెడీగా ఉంచిన ఏడు క్వింటాళ్ల కుళ్ళిన మాంసం పట్టుబడిన విషయం తెలిసింది. అదేవిధంగా అంబర్ పేట్ మెయిన్ రోడ్డు, అలీ కేఫ్, పటేల్ నగర్, ప్రేమ్ నగర్, బాపు నగర్, బాగ్ అంబర్ పేట్, మల్లికార్జున నగర్, లాల్ బాగ్, గోల్నాక మార్కెట్, తాడి కంపౌండ్, నల్లకుంట, శంకర్ మఠం మార్కెట్, తిలక్ నగర్, కాచిగూడ, కమేలా తదితర ప్రాంతాల్లోని కొంతమంది చికెన్ సెంటర్ల నిర్వాహకులు చనిపోయిన కోళ్లు, కుళ్ళిన చికెన్ కు కెమికల్స్ కలిపి స్థానికంగా ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు, జనతా బార్లకు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ కుళ్ళిన కోడి మాంసం విక్రయాలపై జిహెచ్ఎంసి సర్కిల్ - 16 ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదులు అందుతున్న సంబంధిత వారు ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. దీనిపై దృష్టి సారించి రోగాలతో చని పోయిన, కుళ్ళిన కోడి సరఫరా చేస్తున్న చికెన్ సెంటర్ ల నిర్వాహకులపై, ఆ మాంసంతో ఆహార పదార్థాలను తయారు చేసి కస్టమర్ల ఆరోగ్యాలను పాడుచేస్తున్న ఆయా యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com